REGISTER No. M. 1118. [illegible] సంవత్సర చందా నం॥ 1-కి రూ 24-0-0 విడి ప్రతి 1-కి 0-1-6.

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపఁబడును

Post Box No. 212 — Telephone No. 2544

సంపుటము ౧౭ — Vol 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 31-వ తేది శుక్రవారము

MADRAS, FRIDAY, 31th JANUARY 1930.

శ్రీ శుక్ల నామ సంవత్సర మాఘమాస శుక్ల ద్వితీయ

సంచిక — No. 254

లాహోరు కాంగ్రెసు విధానము మార్పు చేయబడవలెను

శ్రీయుత టి. ప్రకాశంగారి విన్నపము

ఒక్కొక్కదినము గడచిన కొలది నూతన రాజకీయపరిస్థితు లేర్పడుచున్నవి. బ్రిటీషు పత్రికలు అంతకంతకు భీతిచెందియున్నవి. వైస్రాయి బెదరింపులతో పలుక నారంభించినాడు. కాంగ్రెసు తీర్మానము ననుసరించి శాసనసభలను విడిచిపెట్టిన వంగరాష్ట్ర నాయకులు శ్రీయుత సుభాసుచంద్రబోసుగారితో సహా కారాగృహముల కంపబడియున్నారు. వంగరాష్ట్రమునందును యితర స్థలములందును బహిరంగసభలు, ఊరేగింపులు 144 సెక్షను క్రింద ఆజ్ఞాపించబడుచున్నవి. భారత శాసనసభాధ్యక్షునకు మునుపటిగౌరవ మిప్పుడు లేదు. శాసనసభల నుండి కాంగ్రెసుపార్టీ బయటికి వెడలుచుండగా తక్కిన పార్టీలన్నియును తమతమ పక్షములకు బలము చేకూర్ప సర్వవిధముల యత్నించుచున్నవి. ఇంకను మరికొందరు వివిధ పార్టీల నొక్కటిగా చేర్ప యత్నించుచున్నారు. వెన్నవరి శాసన సభలో, వైస్రాయి ప్రకటన నంగీకరించుచు, శ్రీయుత పట్టాభి గారు ఢిల్లీ నాయకుల ప్రకటనకు బలము నిచ్చుటకు దెచ్చిన సవరణను నిరాకరించుచు, గావింపబడిన తీర్మానము బట్టి, యిప్పుడు శాసన సభలయందు మిగిలియున్న వారి యభిప్రాయ మెట్లున్నదో ప్రజలకు స్పష్టపడగలదు. దీని కంతటికిని కారణము, కాంగ్రెసు నిర్మాణకార్యక్రమము పూర్తి గాక ముందే పూర్ణ స్వరాజ్యమును ప్రకటించుటయే యున్నది. గత ఆరేండ్లనుండియు కాంగ్రెసుసభ్యు లాక్రమించియుండిన ఒక్కటే అనువగు స్థానమును విడిచి పెట్టవలసినదిగా ఆదేశించుటయును, దీనికంతటికిని కారణ మనుటకు సందేహ మేమున్నది? కాంగ్రెసు సభ్యులు శాసన సభల నాక్రమించి అప్పుడప్పుడు తమలో తమకెన్ని క్షేమము లుదయించినను ఒకేవిధముగా [illegible] పట్టుదలతో [illegible] చేసిరి. వైస్రాయి యిట్టి ప్రకటన చేయుటకు కాంగ్రెసు నాయకుల [illegible] పనులే కారణము. కాంగ్రెసు పార్టీ ... ఇతర పార్టీలన్నిటి నొక్కటిగా చేర్ప సాధ్యపడగలదేమో కనుగొన ప్రయత్నించెను. కాంగ్రెసు ఒకసారి శాసనసభలను విడిచిపెట్టగానే ప్రభుత్వమువారు ఓ నిమిషమైనను ఊరకుండక తమ స్థానములను [illegible] దేశమునకు ద్రోహము చేయుచున్నారు. ప్రభుత్వమువారు భారతదేశమును లోంగదీయుటకు అనుసరింపబడిన యున్న మార్గము వైస్రాయి గారి 25 తేది ప్రకటనలో స్పష్టముగా వింపబడినది. ప్రజలయొక్క శ్రేయస్సును పడగొట్టుటకు నిర్బంధము ప్రారంభింపబడినది. ప్రభుత్వమువారు శాసనసభల మూలమున దేశమును సాధ్యమగునంత కొల్లగొట్టుట కిదియే మంచి యవకాశముగా తలంచియున్నారు. భారతశాసనసభయొక్క ప్రత్యేకసమావేశము సైమను కమిషను రిపోర్టును విచారించుటకు కాదు. సైమను కమిషనుమీద కాంగ్రెసుపార్టీ పూర్వమువలె ... బహిష్కరించెనో, ఆ స్థలమునందు యీ ప్రత్యేక సమావేశము కూడునని ... ఈ సమావేశము పూర్తియగుయున తోడనే సైమను కమిషను రిపోర్టు పై ప్రజాభిప్రాయమును సంపాదించుటకు సాధారణయెన్నిక జరుపబడును. ఇతరులలో ప్రభుత్వమువారు ప్రాముఖ్యమునకు [illegible] శాసనసభ లేర్పడిన పిమ్మట [illegible] ... కలయుద్దేశమును ప్రజలు గమనింపవలెను. ఇట్టి విధానమును ప్రభుత్వమవలంబింప సాహసించుటకు, కాంగ్రెసుసభ వారు యసంయములో శాసనసభలను విడిచి పెట్టుటయే కారణమైయున్నది. కాంగ్రెసు [illegible] కార్యక్రమము బట్టి, శాసనసభలనూర్చిగాని, నియోజక[illegible] ప్రబోధముగావించు విషయమునూర్చిగాని కాంగ్రెసు [illegible] సభ్యులకు వీలు లేదు. నిర్మాణకార్యక్రమములతోను, [illegible] శాసనోల్లంఘనమునకు సిద్ధమగువరకును పూర్ణస్వాతంత్ర్యము [illegible] అర్థమును ప్రజలకు బోధపరచుట తోను, మాత్రమే [illegible] కాలమును గడుపవలసియున్నది. కాంగ్రె[illegible] చెన్నపు[illegible] స్థానములమిండి, నియోజకవర్గములవోట్లు, [illegible] పూర్ణస్వాతంత్ర్య [illegible] మనవగానీ, లేక అభిప్రాయభేదము కలిగినదగానీ, భిన్నముగా నిర్ణయించుకొని, అప్పటిస్థితి యెట్లుండును? కాంగ్రెసు వర్కింగు కమిటీవారును, అఖిలభారత కాంగ్రెసు కమిటీ వారును, ఆలస్యము గాక పూర్వమేర్పడిన ... పునర్విచారించి, కాంగ్రెసు విధానమును మార్చెదరా? కాంగ్రెసునాయకులు కాంగ్రెసు తీర్మానమునుండి వెనుకకు మరలవలెనని నా యభిప్రాయముతో ఏకీభవించునట్టి వా రందరును కాంగ్రెసు టిక్కెట్టు మీద గాకుండ తమ స్వంత టిక్కెట్లు మీదనే ఒక బలమగు కాన్స్టిట్యూషనల్ పార్టీని, దేశమంతట నాధారము గావించుకొని దేశగౌరవమును నిలువబెట్ట గలుగునట్టియు, తాము కాంగ్రెసు సభ్యులు కాలేక పోయినను దేశవిమోచనమునకు తోడ్పడ సిద్ధముగా నుండగలుగునట్టియు కాన్స్టిట్యూషనల్ పార్టీ నొకదాని నేర్పాటు చేయుదురుగాక యని విన్నవించుచున్నాను.

చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 31-వ తేది శుక్రవారము

1. ధాన్యములు

బియ్యమువడ్లున్ను

కుసుమ కేశాలిబి ,, బ 46 సేరు	రు 12 8 0	18 4 0
సెల్లారిబి ,, డిటో 42	,, 18 8 0	14 0 0
కిల్లి ,, డిటో 46	,, 16 0 0	17 0 0
రాగులు ,, రా. 164 బస్తా 1-కి	,, 11 0 0	12 0 0
సజ్జలు ,,	,, 19 0 0	20 0 8

2. ధాన్యము పప్పులు

కందులు బస్తా 1-కి రా 205	,, 16 0 0	10 7 0
పెసలు ,, డిటో	,, 17 0 0	19 0 0
మినుములు ,, డిటో	,, 14 0 0	16 0 6
సెనగలు ,, డిటో	,, 17 8 0	18 0 0
ఉలవలు ,, 195	,, 8 4 0	8 8 0

3. నూనెవస్తువులు

నువ్వులనూనె కా 1-కి	,, 110 0 0	118 0 0
ఆముదము 1-కి	,, 14 0 0	19 0 0
తెల్ల సెనగపప్పు కా 1-కి	,, 40 0 0	41-0-0
తెల్ల సెనగనూనె గానుగ కా 1-కి రు 98 మిసుకగానుగ 95		
ఆముదము కా 1-కి	102 0 0	105 0 0

4. చిల్లరవస్తువులు

ఛాయపసుపు కా 1-కి	100 0 0	105 0 0
కూరపసుపు ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరువి) కా 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, కా 1-కి	28 0 0	42 0 0
గుంటూరుపొగాకట్టు నీలిమందు మణుగు 1-కి రు 40 45		
బెల్లము ,, 1-కి	రు 28 0 0	49 0 0
ఆస్కా-చక్కెర బస్తా 1-కి	,, 28 14 0	24 2 0
చింతపండు కా 1-కి	,, 28 0 0	38 0 0

5. ఇనుము

పట్టారకం కా 1-కి	,, 80 0 0	81 0 0
చదరం	,, 24 0 0	80 0 0
రపుండు	,, 24 0 0	80 0 0

6. నూలు

నం 20 ఇన్ని సింగారంబాకు	రు 7 12 0
నం 6 ,, కటారి	,, 4 9 0
నం 24 ,, లాల్	,, 5 10 0
నం 40 జాక్సను 10 పౌ	,, 10 0 0
నం 20½ రెట్టరేడి	,, 6 14 0
నం 40 రాణి	,, 8 14 0
నం 4 చెన్న మసీదు	,, 4 8 0
44 గాంధీ	,, 5 2 8

7. లోహములు

కంచు 100 తులాలు 1-కి	రు 49 8 0 రు 18	2 0
ఇత్తడి తులాలు 1-కి	,, 21 18 0	23 0 0
పురకు 1-కి		18 6 0
ఇ తగడి కా 1-కి	,, 248 0 0	245-0-0
రాగి కా 1-కి	,, 327-0-0	329-0-0

8. రంగులు

అలినీలం క్రీటురలాందు ఆలిజరయిన్ సింగారంగారుల్క-

	పిపా 1-కి గ్రేలం 200 కి రు	47 0 0
,,	నీలిరంగు 1 రతి	1 10 0
,,	14 రతులు	1 10 0
,,	28 రతులు	1 9 0
,,	56 రతులు	1 8 6
,,	1 అందరు	1 8 0
రక్కుటంగొన్నస్టా కరెట్ అనగా (టర్కీ-రెడ్డు)		3 4 0
గ్రాండ్ 2 8		1 0 0
పత 4		1 3 0

చెన్నపురి శాసనసభ

పబ్లిక్ అకౌంట్సు కమిటీ నివేదిక

ఆర్థికవిధానము విమర్శింపబడుట

సభ సమావేశము సాయంకాలము 2-30 గంటలకు సభలో తగినంతమంది సభ్యులు లేకపోవుటచే ఏర్పాటైనను ఆలస్యముగ నిన్నటి మధ్యాహ్నము ఫలాహారానంతరము చెన్నపురి శాసనసభ సమావేశమాయెను. గౌ॥ ప్రధానమంత్రిగారు ఉపపాదించిన సప్లిమెంటరీ గ్రాంటు ఆమోదింపబడెను.

పబ్లిక్ అకౌంట్సు కమిటీ రిపోర్టు

చెన్నరాష్ట్రముయొక్క పరిపాలనా ఆయవ్యయముల పై పబ్లిక్ అకౌంట్సు కమిటీవారి రిపోర్టును 1927–28 సం॥ల ఆడిటు ఆఫీసరుగారి రిపోర్టును సభవారిచే గ్రహింపబడవలెనని ఆర్థిక సభ్యుడు సర్ మాయిరుగారి పక్షమున ఏ. వై. జి. శాంటెల్‌గారు ఉపపాదన గావించుచు కమిటీవారి పరిశ్రమకు తమ కృతజ్ఞతను వెల్లడించిరి.

సర్ ఎ. పి. పాత్రోగారు ఉపపాదనపై మాట్లాడుచు ఆర్థికశాఖవారు ప్రతి సంవత్సరమును ఆయవ్యయముల పట్టికను తయారుచేయుటయందు ఎక్కుడు శ్రద్ధ వహింపవలెననియు, కమిటీవారి సూచనల సమయములో పెట్టవలయుననియు పల్కిరి.

శ్రీ సి యస్. రత్న సభాపతి ముదలియారుగారు మాట్లాడుచు ఖర్చులపై అంచనా లధికముగను ఆదాయపుపై యంచనాలు స్వల్పముగా చూపబడుచున్నవనియు, సభ్యులతో విద్యాశాఖలకు ఎక్కువ గ్రాంటులను కోరకుండుటకుగాను యిట్లు చూపబడుచున్నదని తలంపవలసియుండుననియు, కొన్నిచోట్ల మరియు ప్రయాణఖర్చులకు అధికమనవ్యయము కన్పించుచున్నదనియు, మెట్టూరు ఆనకట్ట నిర్మాణము విషయములో టెండరులు తీసికొనకుండగనే వేయిటన్నుల సిమెంటును ఆర్డరుచేయుటను ఆడిటువారు కనిపెట్టలేకపోయిననూ, ఈ కమిటీవారు కనిపెట్టజాలరనియు, ఇట్టిచేతలకు బాధ్యులైన ఉద్యోగులపై తగినచర్య నెకొనవలెననియు పల్కిరి.

యఫ్. యి. శేముస్లగారు మాట్లాడుచు వర్తక పరిశ్రమాభయములు, వాణిజ్యసంస్థలపట్ల ప్రభుత్వమువారు రవలంబించిన పద్ధతులు వ్యాపారలక్షణముగా లేవనియు, చేపలపట్టు ట్రాలరులపై నిరుపయోగముగ ధనమును వెచ్చించుటనుగూర్చియు, సాంకేతిక, పారిశ్రామిక విద్యాలయములకు మున్పటి, పలువదివేల రూపాయలు పెట్టి యంత్రములను గొని 20 వేలకు తక్కువగా వానిని మరొకరికి అమ్ముటనుగూర్చియు, తోళ్ల వాణిజ్య పాఠశాలను పబ్లికు అకౌంట్సు కమిటీవారు రెండేండ్ల క్రితమే మూసివేయవలసినదిగా శిఫార్సు చేసియుండినను యిప్పటికిని ఆ విషయమై ప్రభుత్వమువారు కట్టనిర్ణయమునకు రాకుండుటనుగూర్చియు, రైలు పరిపాలనయందలి లోపముల నిప్పటికిని సవరింపకుండుటనుగూర్చియు విమర్శించి వెంటనే ఈ విషయములందు కమిటీవారి సూచనల సమయములో పెట్టవలెననిరి. హిందూదేవాదాయ బోర్డునకు తిరిగి చెల్లించు షరతుపై అరువుగా యిచ్చిన మొత్తము మూడులక్షలవరకు ధనమును ఆద్యాన్సుగను బుణముగను యివ్వబడియుండెననియు కాని, ఆ ధనము తిరిగి బోర్డువారిచే చెల్లింపబడు అవకాశము లంతగా లేవని కమిటీవారు తెల్పియుండిరనియు పల్కిరి.

శ్రీ అర్పుదస్వామి ఉడయారుగారు గూడ ప్రభుత్వమువారి వ్యయవిధానమును ఆక్షేపించి కమిటీవారి సూచనలయెడల సంప్రీతిని ప్రకటించిరి.

కె. ఏ. నల్లానాగారు ప్రభుత్వపైపు తీవ్రముగా నిరసించుచు ప్రభుత్వమువారి ఆర్థిక విధానమునుగూర్చి సభవారు శ్రద్ధవహింపకుండుటకు మిగుల విచారించిరి. సభను త్వరగా ముగింపవలెనని సభ్యులు ఆతురత జూపుచున్న ఈ సమయమున నిట్టి ప్రధాన విషయమును చర్చకు దెచ్చు టెంతమాత్రమును యుక్తియుక్తము గాదనిరి.


హిందూ దేవాదాయ బోర్డువిషయమై బోర్డు మెంబరులకు వేతనము లొసంగుట తప్పనియు, ఉచితముగ పనిసేయగల హిందూప్రముఖు లెందరో గలరనియు వీరి వేతనములకై మతసంస్థలు దేవాలయములపై పన్నును వసూలుచేయు ఆచారము చాలా ఘోరమైనదనియు, ఏ దేశమునగాని యిట్టి ఆచారమెందును లేదనియు పల్కిరి.

ఎ. ఎ. మునిస్వామిపిళ్లెగారు మాట్లాడిరి.

గౌ॥ [illegible] శాఖా మంత్రిగారు మాట్లాడుచు తోళ్ళ వాణిజ్యపాఠశాలయందు బాలావాసిలు వ్యయమును తగ్గించితిమనియు, విరముల నూతనలను సాధ్యమైనంతవరకు కమిటీలలో పెట్టెదమనియు పల్కిరి.

ఆర్థికశాఖా కార్యదర్శి వాట్సనుగారు విమర్శకులకు సమాధానమిచ్చుచు, సభ్యులు గావించిన విమర్శలన్నిట్ని ఆర్థిక శాఖవారు శ్రద్ధతో పరిశీలించి అనుసరింపదగిన సలహాలను స్వీకరింతురనియు, పబ్లికు అకౌంట్సు కమిటీవారును, సభలో

హైకోర్టు ఓ చియొద్ద సభ



మదరాసు పోస్టుటెస్టు ఉద్యోగుల సభయందు బి. శివరావుగారు, రామసోమయాజులు నాయుడుగారు ఉపన్యసించిరి. (ఏ. ఎర్. ఏ.)

పెక్కింద్రము ఆదాయపు అంచనాల తగ్గులను, ఖర్చులపై పు అంచనాల హెచ్చుగను ఉండుటనుగూర్చియే విమర్శించియుండిరనియు, అంచనాలతయారుచేయు విషయము, చాల కష్టతరమైనదనియు, ఇది ఒకేమారు గాక, సంవత్సరము పొడుగునను వచ్చుచుండునని యు, ఆయవ్యయ పట్టిక అంచనాలు జనవరితో సామాన్యముగ పూర్తియగుచుండుటయు, కేస్తుసాలు జనవరితో ప్రారంభమగుచుండుటచేతను, నికరపు అంచనాలను తయారుచేయుటకు చిక్కులు కలుగుచున్నవనియు, వ్యయము విషయములో నీ 1930 కటి సంవత్సరమునుబట్టి రాగల సంవత్సరము అంచనాలు వేసిన సరిపోవాలదనియు, వేర్వేరు శాఖలయొక్క ఖర్చు అవసరముల పైనే అంచనాలు ఆధారపడియుండుననియు, ప్రయాణపు ఖర్చుల విషయములో అమితవ్యయము తగ్గుటకు నిబంధనల గావించితిమనియు పల్కిరి.

పిదప ఉపపాదన ఆమోదింపబడెను. అధికార కార్యక్రమము నిన్నటితో ముగింపబడెను.

అంతట సభ నిన్నటికి ముగించిరి. రేపు అధికారేతర కార్యక్రమము గ్రహింపబడును.

మైసూరు రైల్వే పనివారి సమావేశము

గిరిగారి యుపన్యాసము

మైసూరు, జనవరి 30—మైసూరు రైల్వేపనివారి వార్షిక సాంవత్సరిక సమావేశము నిన్న గిరిగారి యధ్యక్షతను జరిగెను. వివిధశాఖలలో పనిచేయుచున్న 2000 పనివారు సభకు వచ్చిరి. ఇదిగాక విద్యార్థులను ప్రేక్షకులుగూడ చాలమంది సభ నలంకరించిరి. మైసూరుసంస్థానములో కార్మికోద్యమముయొక్క వివరములను గూర్చి రామశర్మగారు ప్రారంభోపన్యాసము గావించిరి.

గిరిగారి యుపన్యాసము

దీర్ఘముగా మపన్యసించుచు ట్రేడ్ యూనియన్ ఉద్యమము యొక్క సిద్ధాంతములనుగూర్చియు, ఈ ఉద్యమము వృద్ధిగాంచవలసిన పద్ధతులను గూర్చియు, ఏ విధముగా యూనియనువలన పనివారికిని ఉద్యమమువలన లాభము కలుగునో ఆ విషయమును గురించియు వివరించిరి. ఐకమత్యము, క్రమముపనిని సరిగా నిర్వర్తించుట యెంత యవసరమో గూడ వారు వివరించిరి. యజమానులకును, కార్మికులకును అనుకూలతయుండునట్లు యని వారాశించిరి. వీరి కార్మికుల యోగక్షేమములయెడల ప్రజారంజకుడగు మైసూరు సంస్థానాధిపతి తగిన శ్రద్ధ తప్పక వహించునని వారనిరి.

తీర్మానములు

ఈ సభ మరల సామ్రాజ్య సమావేశమై నిర్ణయింపవలయు యూనియను యొక్క బైలాలను, ముందు జరుగవలసిన పనిని నిర్ణయించెను. రైల్వే పనివారి సంఘమునకు ఈ సంఘమును అంతర్భాగముగా చేయుచు తీర్మానమామోదింపబడెను. జి. ఐ. పి. రైల్వేపనివారి కష్టములో సానుభూతి తెలుపుచు మరియొక తీర్మానము ఆమోదింపబడెను. ఏజంటుకు ఒక మెమొరాండం పంపుటకు తీర్మానింపబడెను.

శ్రీయుత వెంకటకృష్ణయ్యగారు ప్రెసిడెంట్ (పోషకుడు) గాను, గిరిగారు అధ్యక్షులుగాను ఎన్నుకొనబడిరి. వెంకటకృష్ణయ్యగారు అంత్యోపన్యాసము గావించినపిమ్మట సభ సమాప్తమయ్యెను. సభ ఆదినుంచి అంత్యమువరకు ఉత్సాహపూరితమై యుండెను. (ఫ్రీ ప్రె)

జె. యమ్. దాసుగారికి జామీను

నియమరహితమగు జామీనును హైకోర్టువారు నిరాకరించుట

కలకత్తా, జనవరి 30:—రాజద్రోహ నేరమునకును, కుట్రకును సుభాష్‌బోసు మొదలగువారితో సంవత్సరము కఠినశిక్ష విధింపబడిన డాక్టర్ జె. యమ్. దాసు గుప్తాగారికి హైకోర్టువారు నియమరహితమగు జామీను నివ్వ నిరాకరించిరి. జామీను యిచ్చుటలో హైకోర్టువారు నియమముల నేర్పరుపరాదని తెలుపుటకు ప్రస్తుతపు జామీనుదరఖాస్తు పెట్టబడెను. (అ ప్రెస్.)

సంపూర్ణస్వాతంత్ర్య దినోత్సవము

ఆంధ్రదేశము

హీరమండలం

26-1-30 వ తేది ఉదయం 8 గంటలకు గ్రామస్థులు కొందరు ముస్తాబులై ఖద్దరు వస్త్రములు ధరించి జాతీయపాఠశాలవద్ద సమావేశమైరి. పాఠశాలా ప్రధానోపాధ్యాయులగు శ్రీ అంపోలు గంగాచార్యులుగారు "గాంధి మహాత్ముని యొక్కయు, కాంగ్రెసు సభాధ్యక్షులగు పండిత జవహరిలాలు నెహ్రూగారి యొక్కయు తీర్మానానుసారము ప్రథమమున పతాకస్థాపన చేయవలసియున్నదనియు, ఈ పతాక త్రివర్ణ పతాకమగుట త్రిసంఖ్యాయుక్తములగు అనేక అభిప్రాయములను వెల్లడించుచున్నది ఎట్లనగా! హిందూసంఘము, మహమ్మదీయ సంఘము, యితర సంఘములను మూడుసంఘముల ఐకమత్యమును బోధించుచున్నది. ఖద్దరు వస్త్రధారణ, మద్యపాన నిషేధము, అస్పృశ్యతానివారణము, అను మూడును ఆవశ్యాచరణీయములనియు, అహింస, సత్యము, శాంతము, అను మూడును ముఖ్యసాధనములనియు, సూచించుచున్నది ఖద్దరు, రాట్నము, అనుపదములు త్రివర్ణయుక్తములు. ఈ పతాక ఖద్దరుతో నిర్మింపబడెను దీనిపై రాట్నచిహ్నము గలదు. సంపూర్ణ, స్వారాజ్య, అనమాటలు మూడేసి అక్షరములుకలవు ప్రస్తుతము దానినే ఒట్టిదానినే కోరుచున్నది ఇంతేకాక త్రివర్ణయుక్తమగు ప్రణవము లేక, మహిమగలదం యు, త్రిగుణయుక్తులును, సృష్టి, స్థితి, సంహారకర్తలగు త్రిమూర్తులు దీనిలో నావహించి యున్నారనియు, ఎరుపు, బ్రహ్మ, పచ్చన(శ్యామల) విష్ణువు, తెలుపు మహేశ్వరుడు అని యు గావున పూజనీయమనియు, మహాత్ముడు అవతారపురుషుడనియు, రత్నము, సుదర్శనచక్ర మనియు, చక్రభ్రమమువలె మన కష్టదశలు పోయి సుఖదినములు రానున్నవనియు, గంభీరముగా నుపన్యసించిరి.

మధ్యాహ్నము ఫిర్కా కార్యదర్శిగారును, లక్ష్మీనారాయణమూర్తిగారును 32 కాంగ్రెసు సభ్యులను చేర్చిరి తిరిగి సాయంత్రము 5 గం॥ జగన్నాథస్వామి ఆలయమువద్ద సుమారు 40 మంది పౌరులు సమావేశమైరి శ్రీ రంగాచార్యులువారు ఉపోద్ఘాతము చెప్పిన పిమ్మట శ్రీ ఈశ్వరప్పగారు సంపూర్ణ స్వాతంత్ర్యతీర్మానమును చదువుచు, దాని ముఖ్యాంశములను సభ్యులకు బోధపడునట్లుల బోధించిరి ఆతీర్మానమును 25 గురు సభ్యులు సంతోషముతో ఆమోదించిరి గాంధీమహాత్మకు జే అనే జయవాదముతో సభ ముగిసెను (ఒకవిలేఖరి)

పిమ్మట జగజ్జయధ్వానములు చెలగ 8 గంటలకు శ్రీ ఆచార్యులవారు పాఠశాలవద్దను పతాకను స్థాపించిరి

తరువాత శ్రీ అంధవరం వెంకటరెడ్డి లక్ష్మీనారాయణమూర్తి మొదలగు సోదరులందరు మంగళధ్వనులతో, జాతీయ గీతములతో మహాత్ముని పటము నూరేగించిరి

(ఒకవిలేఖరి)

ప్రియాగ్రహారం

ఈ గ్రామమందు 26-1-1930 తేదిని పగలు ఘం 5 ల సమయమందు మహాత్ములవారి ఛాయాపటముతో అన్ని జాతులవారు సుమారు రెండు వందల మంది యూరేగింపు టుత్సవమందు పాల్గొని మూడు మేళతాళ వాద్యములతోను తరుపరి జాతీయపతాకముతో కన్నెపల్లి లక్ష్మీనరసింహంగారు ముందునడువ గ్రామ సన్నివీధులను తిర్గి శ్రీ శ్రీ శ్రీ త్రిపురాంతక విశ్వేశ్వరస్వామి ఆలయసమీప బహిరంగస్థలమందు సభచేసి దేశీయమహాజనసభ కార్యనిర్వాహకసభలో నామోదింపబడిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును శ్రీపాద సత్యనారాయణశర్మగారిచే చదువబడినపిమ్మట అందరికి యిష్టమున్నది లేనిది తెలియజేయుటకు యిష్టముగలవారు చేతు లెత్తుమని కోరగా స్వల్పసంఖ్యతప్ప మిగతా వందరు చేతులెత్తిరి.

తదుపరి గ్రామసంఘమును స్థాపనచేసి సదరు సంఘమునకు శ్రీపాద సత్యనారాయణ శర్మగారిని అధ్యక్షులుగాను బూరెల చలమయ్యగారిని కార్యదర్శిగాను, భీమరత్న రామాయణం సూర్యనారాయణగారిని సహాయ కార్యదర్శిగాను కన్నెపల్లి లక్ష్మీనరసింహంగారి దళనాయకులుగాను నిర్ణయింపబడినది.

తక్షణమందు సుమారు నలుబదిమంది కాంగ్రెస్ తీర్మానమనుసరించుచు మెంబర్లుగా చేరిరి. పంచములుకూడా మెంబర్లుగా చేరిరి.

బూరెల చలమయ్య.

ఆగిరిపల్లి

26-వ తేదీ ఉదయం శివాలయములో 15 గురు దుర్గాభిషేకమున్ను 8½ గంటలకు పతాకోత్సవమున్ను జయప్రదముగా జరుపబడినది. మధ్యాహ్నం 5 గంటలకు తిరిగి పతాకస్థాపనము దమ్మన్న మంటపంవద్ద స్వాతంత్ర్య తీర్మానము సభ్యులచే అంగీకరింపబడినది. సుమారు 150 మంది సభలో పాల్గొనిరి. వ్యతిరేకులు లేరు పోలీసు హెడ్డుకానిస్టేబుగారు రెవిన్యూ యినస్పెక్టరుగారు గ్రామ మునసబుగారు మరొక కరణంగారు హాజరైరి

* * * * *

చేబ్రోలు

26 తారీఖున కాంగ్రెస్ ఆదేశానుసారము ఉదయం బ్యాండు వగైరా మేళతాళములతో గ్రామమందు స్వరాజ్య జండాలతో ఉత్సవము జరిపి జండా శ్రీ గాంధి సరస్వతీ నిలయముపై స్థాపించి సాయంత్రము పైఠాంఢాగారమువద్ద మ॥ రా॥ రా॥ శ్రీ కేచిరాజు కామేశ్వరరావుగారి అధ్యక్షతక్రింద కాంగ్రెస్ స్వాతంత్ర్య తీర్మానము మూడునందల ప్రజలయెదుట చదివి వివరించి యీ తీర్మానమంగీకరించినవారు చేతు లెత్తుడన యిరువదిమంది అంగీకరించిరి. తదుపరి గ్రామ సంఘము 14 గురితో స్థాపింపబడెను. (వాసిరెడ్డి వెంకయ్య)

* *

నూజవీడు

ఈది 26-1-30 తేది నూజవీడు గ్రామములో ఉదయం పతాకవందన ఉత్సవమున్ను, సాయంత్రం 5 గంటలకు మహాజనసభయున్ను జరిగి అఖిలభారత జాతీయ కార్యనిర్వాహక సంఘమువారిచె, ఏర్పరింపబడిన తీర్మానము చదువబడినది. పెక్కుమంది చేతులెత్తి దానిని ఆమోదించుట జరిగినది. సభాసమయమునకు పోలీసు సర్కిల్ యినస్పెక్టరున్ను ఒక కానిస్టేబులున్ను కూడా అచ్చటనే వుండిరి (ఒక విలేఖరి)

* * *

గుండుగొలను

26 వ తేది ఉదయం 8 గంటలకు ఏబదిమందికి పైగా సమావేశమై జాతీయగీతములను పాడి జండాకు అభివాదనము చేసినపిమ్మట శ్రీ కూచిభొట్ల వీరవెంకయ్యగారిచే జాతీయ పతాక నెలకొల్పబడెను పిదప కాంగ్రెసుసభ్యులు చేర్పబడిరి తిరిగి సాయంత్రం 5 గంటలకు సుమారు 150 మంది సమావేశమై ఆలిండియా కాంగ్రెసు వర్కింగుకమిటీవారు జారీచేసిన తీర్మానమును భోగరాజు పేరరాజుగారు చదువగా అందరు నిలచి చేతులెత్తి తీర్మానమును ఏకగ్రీవముగా నామోదించిరి సంపూర్ణస్వాతంత్ర్య పతాక గావున క్రిందకు దింపకుండ పైననే కట్టివేయబడెను. జండా అభివాదనము నిత్యము ఉదయము సాయంత్రములయందు జరుపబడుచున్నది.

(గ్రామ కాంగ్రెసుకమిటీ సెక్రటరీ.)

* * * * *

కైలాసపట్నం

అఖిలభారత కాంగ్రెస్ కమిటీవారి ఆజ్ఞానుసారం కైలాసపట్న గ్రామకాంగ్రెస్, కమిటీవారు జాతీయ పతాకప్రతిష్ఠాపనచేసి తదనంతరం కాంగ్రెస్ సభ్యులనుచేర్చి, ఖద్దరు ప్రచారము జరిపి సాయంత్రం 5 గంటలకు పేరట్ల గ్రామములో పెన్మెత్సరాజు లక్ష్మీనరసింహంపంతులుగారిఅధ్యక్షతక్రింద సభ జరిగించి అఖిలభారత కాంగ్రెస్ కమిటీవారిచే యేర్పరచిన సంపూర్ణ స్వాతంత్ర్య ప్రకటనము సభలో చదివి సభ్యు లందరిచేతను ఆమోదింపబడినది. సుమారు రెండువందలమంది సభ్యులు వచ్చిరి. కైలాసపట్నంలో వేంచేసియున్న శ్రీ రాజగోపాలస్వామి దేవాలయమున కాంగ్రెస్ కమిటీ సభ్యులెల్లరిచే ప్రార్థనలు సలిపి భగవంతు నర్చించిరి. (ఒకవిలేఖరి)

* * *

కైకవోలు

26, తేదీ కాంగ్రెసు ఆదేశప్రకారము జాతీయ పతాకను గ్రామ సంకీర్తన మొదర్పు శ్రీ రాంమందిరము నందు స్థిరముగ నెలకొల్పడమైనది. అక్కడ కేతెంచిన యేబదిమంది కాంగ్రెస్ తీర్మానము నంగీకరించిరి అధ్యక్షులు దాట్ల సూర్యనారాయణ రాజుగారు జండా నత్యుత్సాహముతో నెత్తిరి. కాంగ్రెస్ తీర్మానము నందరకు చదివి విశదపరచిరి. తీర్మానమేకగ్రీవముగా నందరిచే నంగీకరింపబడెను. ఈ రోజునకే యిరువది మంది కాంగ్రెస్ సభ్యులను చేర్చి గ్రామ కాంగ్రెస్ సంఘము నేర్పాటుచేసిరి. అధ్యక్షులుగ శ్రీ సత్యనారాయణ జంగార రాజుగారిని, కార్యదర్శులు శ్రీ అప్పసాని రామన్న చౌదరిగారలను ఎన్నుకొనడమైనది. (ఒక విలేఖరి)

ఈడుపుగల్లు

బెజవాడతాలూకా, కృష్ణా

26-1-30 తేదీన అఖిలభారత జాతీయ మహాసభవారి వర్కింగు కమిటీ తీర్మానము ననుసరించి నేటి ఉదయము 8 గంటలకు మా గ్రామ కాపురస్థులును నేడు అత్యుత్సాహముతో కృషి సల్పినటువంటి వీరమాచనేని వెంకట్రామయ్య చౌదరిగారిచే జాతీయపతాక ప్రతిష్ఠ జరుపబడెను. తదుపరి సాయంత్రము 3 గంటలకు శకటముమీద దేశీయ మహోన్నత నాయకుల పటములతోడను, "మహాత్మగాంధీకి జే," "వందేమాతరం" అను లిఖితపూర్వకమైన అట్టలతోడను, అందున్న స్థానమందు రాట్నముతోను అమర్చబడి, పిదప పుష్పసముదాయములతో కూడిన కోటుమీద లోకమాన్య బాలగంగాధర తిలక్ మహాశయపటమున్ను, మహాత్ముని పటమున్ను అలంకరింపజేసి పుర ఊరేగింపుకు బయలుదేరుటతోడనే జను లుత్సాహమును ఇనుమడించునట్లు భజనలతోడు, జాతీయకీర్తనలును, మహాత్మ గాంధికి జే, జవహరిలాల్ నెహ్రూకు జే, భారతమాతకు జే, వందేమాతరం యను జయధ్వనులతోడను సకలవిధముల వాద్యములతోడను మిన్నుముట్టునట్లు సుమారు నాల్గువందల జనసముదాయంబుతోకూడి పురవీధులందు ప్రతిగృహమున యివ్వబడిన హారతులు మహాత్మునకు వినిపించుచు ఊరేగింపు గావింపబడెను. పిమ్మట 5 గంటలకు సభగా కుదిగూడి సీతారామయ్యగారి ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు కార్యదర్శి వారిచే పంపబడిన సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానపత్రిక జదువబడునపుడు పురవాసులు గనుబరచిన దేశాభిమానము వర్ణనాతీతము పిదప దేశీయ ధ్వనులతో సభ ముగింపబడెను.

ముక్కామల సుబ్బారావు చౌదరి.

* * * *

వదలి

జనవరి 26 వ తేదీన పశ్చిమగోదావరిజిల్లా తణుకుతాలూకాలో చేరిన వదలి గ్రామమున కాంగ్రెసు ఆదేశానుసారముగా విలేజి కాంగ్రెసు కమిటీని స్థాపించడమయినది.

(ఒకవిలేఖరి)

* *

తిప్పనగుంట

గన్నవరంతాలూకా తిప్పనగుంట గ్రామములో జాతీయ పతాకోత్సవము జయప్రదముగా జరిగెను. 2 గంటలకు బడి బాలురచేత జాతీయగీతములు పాడించుటతో ప్రారంభమై నగర సంకీర్తన మొదర్పుడు 8 గంటకు తిరుగ గమ్యస్థానము చేరి అచ్చట శ్రీ సీతారామాంజనేయ గ్రంథాలయ మందిరమునందు ప్రస్తుతము హిందీ తెలుగు పాఠశాల లుండినట్టియు ధర్మశాలపైని సంఘ యులవాటి శేషావతారంగారిచే పతాకస్థాపన మొనర్చబడి తిరిగి గీతములతో సభ ముగిసెను. కాంగ్రెసుకమిటీవారి ప్రకటన చదువబడెను. గ్రామములో చాలమంది ప్రముఖులు పాల్గొనిరి (ఒకవిలేఖరి)

* * * *

మునిఖండ అగ్రహారం

లాహోరు కాంగ్రెస్ తీర్మానానుసారముగా మునిఖండ అగ్రహారం (రజోలు తాలూకా) లో సంపూర్ణ స్వాతంత్ర్య దినోత్సవము సలుపబడినది గ్రామమునందలి యువకులందరు కార్యనిర్వాహణము వహించి యుదయమునకే జయజయధ్వానములతో వందేమాతరం కేకలతో 8 గంటలకు స్వాతంత్ర్య పతాక నెగురవేసిరి మధ్యాహ్నము ముత్సవముతో బయలుదేరి గ్రామమునందలి మాలమాలలకును సంచరించి ప్రజలందరకు యీనాటి యుత్సవాధిక్యతను తెలియపరచిరి సాయంకాల మైదుగంటలకు బ్రహ్మాండమైన యుత్సవములో స్వాతంత్ర్య తీర్మానములు చదువబడి ప్రజలకు వివరించి తెలుపబడెను. తీర్మాన మేకగ్రీవముగా నామోదింపబడెను.

ఉదయమున రాట్నములపై నొక గంటసేపు నూలువడకబడెను వగైరా చేయుట మొదలగుపనులు ప్రదర్శింపబడి జరుగు పనులవలని లాభములు వివరించి తెలుపబడెను.

మధ్యాహ్నము కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగారు గ్రామస్థుల పెక్కుమందిని కాంగ్రెస్ సభ్యులనుగా చేర్చియుండిరి.

కాంగ్రెస్ సంఘ కార్యదర్శి

పెదకళ్లేపల్లి

ఈ గ్రామములో సంపూర్ణ స్వరాజ్య తీర్మానము 26-1-30 తేది సాయంత్రం 5 గంటలకు జాతీయపతాకను మేళతాళములతో ఊరేగించిన పిదప బహిరంగసభలో ఆమోదింపబడెను. ఆ సమయమున (రాట్నములు) నూలువడుకుటను ప్రదర్శింపబడెను. (ఒకవిలేఖరి)

మాడుగుల - విశాఖపట్టణముజిల్లా

స్వరాజ్యస్థాపన మహోత్సవ మీ ప్రాంతమున కడు వైభవముగ జరిగినది. వెనుక 1921 లో ఈజిల్లాలో అసహాయోద్యమ విధాన నిర్వహణమునందు ముందంజవైచిన గ్రామములలో, ఈ మాడుగులయొక్కటి. 26 వ తేది ఉదయము 7 గంటలకు శ్రీయుతులు భమిడిపాటి చినయజ్ఞనారాయణశర్మ, జగన్నాథ భూపతి దేవవర్మ, బలరామ భూపతి దేవవర్మ, అమరయ్యశెట్టి మొదలగు ప్రచారకులు పతాకములనరించి, జయజయ ధ్వానములతో మంగళవాద్యములతో, యువకులు జాతీయగీతములు పాడుచుండ, స్వతంత్రభారతదేశపతాక మనకు, లిఖ వాగ్లుజరిపిరి. ఉత్సవము నడచుచుండ ప్రజలు గుంపులుగుంపులుగ వచ్చిచేరిరి మితిమీరిన యుత్సాహము ప్రజాసామాన్యమున ప్రబలినది. ద్విగుణీకృతమగు యుత్సాహముతో నిర్మాణకార్యక్రమము ప్రారంభింపబడెను. పూర్వపు కాంగ్రెసు అధ్యక్షులు లాహోరులో మహాజనసభవారు చేసిన తీర్మానమునుగురించి, విపులముగను, పరింపదగను తెలిసికొనిన మీదట 68 గురు సభ్యులు వెంటనే చేరిరి. పైసభ్యులందు సుమారు 20 మంది స్త్రీలు కూడ కలిగియుండుట శుభావహము.

మొదటినుండియు కాంగ్రెసుసభలు జరుపుచుండిన శ్రీమత్స్యపంకము జగన్నాథ భూపతి దేవవర్మగారి ఇంటియెదుట గల తోట స్వరాజ్యపతాకము ఉదయము 8 గంటలకు ఎత్తబడినది. శ్రీ పీసపాటి యజ్ఞనారాయణశర్మ, అమరయ్యశెట్టి, కోన అప్పలస్వామిగార్లుకూడ, వారివారియిండ్ల స్వతంత్రేచ్ఛా సూచకములగు, జాతీయపతాకముల నెలకొల్పిరి. ఆదివారమంతయు కూడ ఖద్దరు విక్రయింపబడెను. ధ్వజస్థాపనలయందు, సాయంకాలము 3 మొదలు 5 వరకు మాలు వసువు ప్రదర్శనము జరుపబడెను. శర్మగారు అమరయ్యశెట్టి, రామమూర్తిగార్లు, ప్రదర్శనమునందు పాల్గొనిరి. రాబోవు ఏప్రెలు 6 వ తేదిని, మాలబడును పోటీపరీక్షకయి, యేర్పాటుచేయబడెను. విజయనగర నివాసులు శ్రీయుత చేకుముళ్ళ సీతారామస్వామిగారు, అప్పుడు అక్కడకు దయచేసి, పోటీయందు గెలుపొందినవారికి బహుమానముగ సొమ్ము 20-0-0 రూ ఇచ్చెదమని సెలవిచ్చిరి.

సమయముగా 5 గంటలకు బహిరంగసభ, పతాకచ్ఛాయ జరుపబడినది. ఈసభకు 100 గురు మాత్రమే వచ్చిరి కాని వచ్చినవారెల్లరుకూడ పరిపూర్ణముగా తాము చేయబోవు తీర్మానమునుగురించి సమగ్రముగ యెరిగి ముందువెనుక నాలోచించుకొన్నవారే. యజ్ఞనారాయణశర్మగారు తీర్మానము చదివిరి. శ్రీమహాత్మగాంధీకి జయ్, అను ధ్వనులు, మిన్నుముట్టుచుండ, నిజముగు సంపూర్ణస్వాతంత్ర్యము తమ కప్పుడే వచ్చినట్లు సంతోషించుచు, ఎల్లరు స్వాతంత్ర్య తీర్మానమేకగ్రీవముగ నంగీకరించిరి. ధ్వజసేవ నిత్యముచేయుటకును, కార్యరంగమున కవసరమగు వెంటనే దిగి పనిచేయుటకును, వలయు శిక్షణ పొందుటకు స్వచ్ఛందసైనికులు కావలెనని తెలుపగనే, దౌర్జన్యరహితసిద్ధాంతమునంగీకరించుచు 12 గురు సైనికులు చేరిరి. ఏ.తిమిరి త్రాగుచుండెడి కోన అప్పలస్వామి యనువారు సభామధ్యమున లేచి నాటినుండి త్రాగుట మానితినని ప్రమాణముచేయుచు, స్వచ్ఛందసైనికదళమున చేరెను. చల్లకొండ రంగారావు, జాగాని సూర్యనారాయణశెట్టి, బొమ్మంతి రావు, రాచూరి వెంకటరమణయ్య మరి నల్గురుకూడ, నాటినుండియు శుద్ధఖద్దరు ధారణమే చేయుదుమని దీక్షపూనిరి. సాయంకాలము 7 గంటలకు, జాగాని సూర్యనారాయణ, తుమ్మల రామమూర్తి గారు మరికొందరు వైశ్యపుంగవులు, చేకుముళ్ళ సీతారామస్వామిగారు తోడురాగా విజయనగరములో ఇప్పుడు జరుగుచున్న ఖద్దరు కో ఆపరేటీవు స్టోర్సు పద్ధతిని, ఇక్కడకూడ ఒక స్టోర్సు నెలకొల్పుటకుగాను నాటువార్త చేర్చెను గలిసిరి. విజయనగరము స్టోర్సుపద్ధతి మహాత్ములవారిచే మిగుల కొనియాడబడినది. 1500 రూపాయిలు విలువగల 300 వాటాలు వెంటనే చేయబడినవి. ఈ పురమున ప్రసిద్ధపురుషుడగు జాగాని సూర్యశెట్టిగారు, ఖద్దరువ్యాపారులు తమ సంపూర్ణ సానుభూతి చూపుటయేగాక, స్టోర్సుకు కావలసిన సొమ్మంతయు 60/0 వడ్డీపైని ప్యాంకింగుపద్ధతిని అప్పు ఇచ్చుటకు అంగీకరించిరి. వైశ్యయువకమండలి, ఖద్దరు నిర్మాణముపట్ల విశేష మగు ఉత్సాహము చూపుచున్నారు. ఎక్కడచూచినను, ఈ స్వాతంత్ర్యోత్సవముపట్ల ఉత్సాహము ప్రబలియున్నది. (పురవాసి)

గాంధీ వైద్యుడు

భవిష్యత్తును గురించిన ప్రశ్నలకు జవాబు వ్రాయుటకు రు 1-0-0, పై ప్రతిప్రశ్నకు 0-4-0, వి. పి. ఖర్చులు 0-4-0, ప్రశ్న వ్రాయునపుడు తెలుపవలెను.

గాంధిజ్యోతిషనిలయము, తిరుత్తణి.

బొంతలకోడూరు (విశాఖపట్నంజిల్లా)

26 తేది ఉదయము 10 గంటలకు జాతీయపతాక స్వరాజ్యకీర్తనలతో ఊరేగింపబడి అఖిలభారత చర్ఖాసంఘము వారి నేతపరిశ్రమాలయమువద్ద పూడిపెద్ది సుబ్బారావుగారిచే స్థాపింపబడెను.

సాయంకాలము 5 గంటలకు నేతపరిశ్రమాలయము వద్దనే పౌరులసభ శ్రీయుత పూడిపెద్ది సుబ్బారావుగారి అధ్యక్షత క్రింద జరుపబడెను. సుమారు 300 స్త్రీ పురుషులు వచ్చిరి.

సంపూర్ణ స్వాతంత్ర్యమునుగురించి పూడిపెద్ది సుబ్బారావుగారు అరగంటసేపు గంభీరోపన్యాస మొసంగిరి. సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము సభ్యులందరిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

జాతీయపతాకగురించి శ్రీయుత నిమ్మల రామలింగం పంతులుగారు ఉపన్యసించిరి.

శ్రీయుత మాడుగుల ప్రసాదరావుగారు గాంధిమహాత్ముని ప్రశంసించుచు వారు రచించిన పంచరత్నములు చదివిరి.

పూడిపెద్ది సుబ్బారావు.

* * *

రామచంద్రపురం

రామచంద్రపురం తాలూకా ప్రజలతరపున లాహోరు కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారిచే నిర్ణయింపబడిన ట్లీయు, శ్రీ గాంధి మహాత్ములవారి ఆదేశముల ప్రకారం సరియైన శిక్షణతో కార్యక్రమము జయప్రదముగా జరుపబడినది. ఉదయం నగర సంకీర్తన జాతీయ పతాక ఎత్తబడెను. యువకులు పాల్గొనిరి. సాయంకాలము ఖద్దరు ప్రచారము, నగరసంకీర్తన, 5 గంటలకు బహిరంగ సభ పోతంశెట్టి బసివిరెడ్డిగారి యాజమాన్యమున జరుపబడెను. సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును సభలో చదువబడినది. అత్యుత్సాహము గల యువకులు పాల్గొనిరి. సదరు తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించడ మయినది. (ఒకవిలేఖరి)

ఏలూరు

ఏలూరులో సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవసభకు హాజరైనవారిలో మైలవరపు తిమ్మయగారొకరట. వారికి స్వాతంత్ర్య తీర్మానము ఆమోదముకాదని చెప్పుచున్నారు.

నల్లూరు

26 తేది ఉదయమున నగరసంకీర్తనము చేసి 8 గంటలకు పతాకోత్సవము జరిపి, సాయంత్రం 5 గంటలకు కాంగ్రెసు తీర్మానములు బహిరంగసభలో చదువబడెను. పలువురు దీని నామోదించిరి. యార్లగడ్డ శ్రీకృష్ణశౌనరి.

పోలవరం

ది 26-1-30 సాయంకాలము 4 గంటలకు శ్రీయుత పురుషులారి కోదండరామయ్యగారిచే స్థాపింపబడిన స్వరాజ్యాశ్రమంలో పురజనులు సమావేశమై లాహోరు కాంగ్రెసులో మహాత్మునిచే తీర్మానింపబడిన శాంతియుతమగు సంపూర్ణ స్వరాజ్యమును పొందుటకు తీర్మానించడమైనది తరువాత వచ్చినవారికిని, మహిళామణులకున్ను అరటిపండ్లు పాలు పంచదారతో ఫలహారము పెట్టబడెను. (ఒకవిలేఖరి)

పర్లాకిమిడి

(స్వకీయవిలేఖరి)

పర్లాకిమిడి 27-1-30 పతాకోత్సవము:— ఈ నెల 26 వ తేదీని కాంగ్రెస్ స్వతంత్ర పతాకోత్సవము జయప్రదముగా జరిగెను ఆనాడు తెలవారుమున నగరసంకీర్తన గావింపబడెను. 8 గం. లకు సరిగా తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి పోకల సత్యనారాయణ గారు జండా ఎగురవైచిరి. సాయంత్రం 4 గంటలకు బ్యాండు వాద్యములతో తిరుబిధి జరిగెను. 5 గంటలకు ప్రత్యేకముగా యేర్పరుపబడిన పందిరిలో శ్రీసత్యనారాయణ గారు స్వాతంత్ర్య తీర్మానము బహిరంగముగాచదివి ప్రేక్షకులకు వినిపించిరి. క్రొత్తనిబంధనల ననుసరించి పలువురు, కాంగ్రెస్ సభ్యులుగా ఆసమయమునందే చేర్చుకొబడిరి.

రైల్వే:— శ్రీ మహారాజా వారిచే వేయబడుచున్న గుణుపురం రైల్వేలో ఇప్పటికి 23 మైళ్లు కమ్మిచేయబడెను. నిర్ణీతస్థానమగు గుణుపురంచేరుట కింకను 9 మైళ్లు తవి కావలసియున్నది

క్రికెటుపందెము:— పూండి వరదావారి క్రికెట్టుజట్టు పర్లాకిమిడి టీములో నిన్న పోటీపడ్డిరి. ఉభయపార్టీలు సమానమని నిర్ణయము గావింపబడెను.

బాపట్ల సబుకోర్టులో

I. P. 59/29.

పిటీషనరు:—(ఋణగ్రస్తుడు) కొగంటి లింగయ్యగారి కుమారుడు వెంకయ్య, కమ్మకులం, వ్యవసాయదారుడు, చెరుకోలి.

ప్రతివాదులు:—(ఋణదాతలు) మరాజీ కేసరిమాల్ కొట్టువారు వగైరా.

1920 సంవత్సరం 5 ఆక్టు 19 వ సెక్షను (2) ననుసరించి పైన తెలుపబడిన పిటీషనరు, తన్ను ఋణగ్రస్తుడుగ తీర్మానించవలసినదిగ కోరుచు పెట్టిన దరఖాస్తు విచారణ నిమిత్తమై 10-2-30 తేదికి వాయిదా వేయబడినదని యిందుమూలమున తెలియజేయడమైనది.

సబ్ కోర్టు, బాపట్ల
23-1-30

ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి ప్రకటన

సంపూర్ణస్వాతంత్ర్యోత్సవము ఆంధ్రదేశమున విరివిగా జరుపబడెను

విరివిగా కాంగ్రెసుసంఘముల స్థాపించుటకు, శాంతిసైన్యమును చేర్చుటకు మండలకార్యదర్శులకు హెచ్చరిక

ఇంతవరకు మా కార్యాలయమునకు చేరిన రిపోర్టుల బట్టి ఆంధ్రదేశమందలి వివిధ ప్రాంతములలో, ఈ క్రింది వివరముల ప్రకారము, 50 స్థలములలో ఈ నెల 26 వ తేదిన సంపూర్ణ స్వాతంత్ర్యోత్సవము జయప్రదముగ జరుపబడె నని తెల్పుట కెంతయు సంతసించుచున్నాను.

1. గంజాంజిల్లా:— పొందూరు, పర్లాకిమిడి.

2. విశాఖపట్నం జిల్లా:— కైలాసపట్నం, విజయనగరం

3. తూర్పుగోదావరి జిల్లా:— కైకవోలు, రామచంద్రపురం, కాకినాడ, రాజమహేంద్రవరం, చామర్లకోట, పిఠాపురం, అమలాపురం, తుని, సీతానగరం, కింగపరం, వంగలపూడి, రావులు, రాజపాలెం, రఘుదేవపురం, ముగ్గళ్ల, ఇనుగంటివారిపేట, రాజంపేట, (ఇందు కడపటి 9 గ్రామములలో ప్రాతఃకాలము జాతీయపతాకోత్సవము, విడివిడిగా జరిగెను. సాయంకాలము బహిరంగసభమాత్రము, అన్నిగ్రామముల కేకముగా సీతానగరమున సత్యాగ్రహ ఆశ్రమమున జరుపబడెను.)

4 పశ్చిమగోదావరిజిల్లా:— నేలపోగుల, పోడూరు, జిన్నూరు, పాలకొల్లు, ఎలమంచిలి, దువ్వ, శావంపూడి, కొవ్వూరు, ఏలూరు, దొంగల్లు ఆనందనికేతనము, పెనుగొండ.

5. తూర్పు కృష్ణాజిల్లా:— పుట్టిగడ్డ, బందరు, అంగలూరు.

6. పశ్చిమ కృష్ణాజిల్లా:— కనుమూరు, పొట్లపాడు, ముస్తాబాదు.

బెజవాడ

7. గుంటూరుజిల్లా:— గరవారెడ్డిపాలెం, తెనాలి, రేపల్లె, ఎలపర్రు, గుంటూరు.

5. నెల్లూరుజిల్లా:— నెల్లూరు, పల్లిపాడు, పొదూరు.

9. చిత్తూరుజిల్లా:— తిరుపతి.

10. కడపజిల్లా:—కడప.

స్వాతంత్ర్యోత్సవముతో పాటు పలు ప్రాంతముల కాంగ్రెసుసంఘముల స్థాపించుట, ఖద్దరు విక్రయించుట మున్నగు కార్యక్రమము కూడ నెరవేర్పబడినది. ఇంకను, చాల గ్రామములయందును, పట్టణములయందు జరిగియేయుండును. కాని వివేదిక రాలేదు. దీనినిబట్టిచూడ, లాహోరు కాంగ్రెసువారు, తమ ఆదర్శమును సంపూర్ణస్వాతంత్ర్యమని ప్రకటించుటవలన, దేశమంతటిలెను, మారుమూల గ్రామములలో సహితము, జాతీయ జీవితమున నూతనోత్తేజము కల్గెనను టనిర్వివాదాంశము. ఫిబ్రవరి 14 వ తేదిని శబర్మతిలో కూడనున్న అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము, మహాత్ముని నాయకత్వమున సంపూర్ణ స్వాతంత్ర్య స్థాపనానుకూలమగు శాసనోల్లంఘన కార్యక్రమ మివ్వనున్నది. ఈ లోపల మనము కాంగ్రెసు సభ్యులను సర్వసన్నద్ధ మొనర్పగల శాంతిసైనికులను విరివిగా చేర్చి, ఆ నివేదికలను అ. భా. కా. కార్యనిర్వాహక వర్గము వారికి చేర పంపవలసియున్నది. ఇంకను, పని ప్రారంభముచేయని జిల్లా కాంగ్రెసు సంఘములవారు నడుముకట్టి దీక్షతో పని ప్రారంభింపవలయునని హెచ్చరించుచున్నాను. ఫిబ్రవరి 10 వ తేది నాటికి అందునటుల, ఆయా జిల్లాల కాంగ్రెసుసంఘ కార్యదర్శులు, తమతమ జిల్లాలలో నేర్పరచిన కాంగ్రెసు సంస్థల, చేర్చిన కాంగ్రెసు సభ్యులు, శాంతిసైన్యము, మున్నగు వివరముల తోకూడిన రిపోర్టును పంపినగాని, 14 వ తేది లోపల కేంద్ర సంఘమునకు సమగ్ర నివేదిక పంపుటకు వీలుండదు. మా కార్యదీక్షపైననే భవిష్యత్కార్యక్రమ స్వరూపనిర్ణయము మాధారపడియుండునని, మండల కాంగ్రెసు సంఘ కార్యదర్శులను తక్కుంగల కాంగ్రెసు నాయకులను గమనింప గోరుచున్నాను.

సీతానగరం 29 1-30. } బ్రహ్మ సుబ్రహ్మణ్యం. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి.

స్వాతంత్ర్యదినోత్సవసందర్భమున తెనాలిలో జరిగిన ఉత్సవము



గాంధీచౌకు కడ ఊరేగింపుసమయమున తీయబడిన ఛాయాపటము



మదరాసు బ్రహ్మసమాజము స్త్రీలు:— బ్రహ్మోత్సవముసందర్భమున ప్రధానమంత్రిగారి భార్య కుమారమంగళం జమీందారిణిగారి అధ్యక్షతను మద్రాసులోని బ్రహ్మసమాజస్త్రీలు సభ జేసిరి. (ప్రె. ఫో. బీ.)

మంతెనవారిపాలెం, పరిసర ప్రాంతములందు

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకా, పిట్టలవానిపాలెం కో-ఆపరేటివ్ యూనియన్ పాలకవర్గసభ 25-1-30 తారీఖున జాతీయపతాక శాశ్వతముగా ఆఫీసుమీద ప్రతిష్ఠింపు లాగున తీర్మానించబడి, 26-1-30 తారీఖున యుదయము యూనియన్ సెక్రటరీగారైన మ-రా-రా-శ్రీ గోకరాజు రామరాజుగారు, మంతెనవారిపాలెం మంతెన సుబ్బరాజుగారు కృష్ణరాజుగార్ల అధిపత్యమున బయలు దేరిన జండావందనోత్సవము పిట్టలవానిపాలెం, గ్రామ మంతయు మేళతాళములతో జై, జై ధ్వనులతో యూరేగింపు చేసి యూనియన్ ఆఫీసుమీద సెక్రటరీగారు జాతీయజండా స్థాపించి ప్రజలందరకు ప్రసాదములు పెట్టినారు.

ఈసుమహోత్సవము యొక్క జండా ప్రతిష్ఠాపన అయిన వెంటనే పిట్టలవానిపాలెం పంచముల గ్రామము వెళ్లి ఆ గ్రామమంతయు యుత్సవము జేసి, ఆ గ్రామమందు శాశ్వతముగ యుండునట్లు జాతీయపతాకను స్థాపించిరి. పంచములు చాలామంది యుత్సవములో పాల్గొనిరి. గవర్నమెంటువారు యెన్ని యిక్కట్లు పెట్టినను మా కెన్ని యిబ్బందులువచ్చినను సంపూర్ణస్వతంత్రస్థాపన అయ్యేవరకు సేయము యీ పతాకము దించమని శపథములు చేసినారు. మంతెన కృష్ణరాజుగారు 2 గంటలసేపు పంచములకు స్వరాజ్యావశ్యకతను జాతీయపతాక అంటరానితనమును గురించి చక్కని హితోపదేశము జేసిరి.

అక్కడనుంచి బ్రాహ్మణుల గ్రామమైన కాకుల్లాడి వెళ్లి అక్కడ జాతీయ పతాకను స్థాపించి విదేశవస్త్రములు కట్టుచున్నవారి ... మండి సేము విదేశవస్త్రములు గట్టము ... ంచేయించి ఒక శపథపత్రముమీద అందరి సంతకములు చేయించిరి.

తిరిగి యీ మహోత్సవము మంతెనవారిపాలెం వచ్చి దాదాపు 30 యిండ్లమీద జాతీయపతాకలు ప్రతిష్ఠించిరి, అన్ని యిండ్లమీద ప్రతిష్ఠించి బీకారీ గాని జండాలు అయి స్వాధీనముల వీలుగాలేదు. మంతెనవారిపాలెంలో మహాత్మా ఆంధ్రదేశపర్యటనము నుండి శాశ్వతముగాను 70 అడుగుల యెత్తుగలిగిన జాతీయపతాక యున్నది. అది శాశ్వతముగానే యుండును. యీ రోజు మంతెనవారిపాలెంలో దాదాపు 100 మంది సభ్యులను చేర్పిరి.

చింతపాలెంలో 26-1-30 తారీఖు యుదయమున శ్రీయుత మంతెన లక్ష్మీపతిరాజు రామరాజుగార్ల అధిపత్యమున గొప్ప జాతీయపతాక మహోత్సవము జరిగి పుదయము 8 గంటలకు జాతీయపతాక స్థాపించిరి

పెదపల్లి గ్రామమందు కూలీలు అత్యుత్సాహముతో జాతీయపతాక మహోత్సవము జరిపి 8 గంటలకు పతాక ప్రతిష్ఠాపన జేసి మద్యపాన బహిష్కారమును చేయుటకు ప్రయత్నములు జరిపిరి

శ్రీయుత మంతెన సుబ్బరాజుగారి కృషివలన యీ ప్రాంతమునందలి పంచములలో మద్యపాన విషయమున చాలా కదలిక గలిగి సంపూర్ణ నిషేధమునకు యేర్పాటులు చేయబడుచున్నవి. మంతెనవారిపాలెం గ్రామములోని హిందూస్థాని సేవాదళ సభ్యులు చుట్టుపట్ల గ్రామములందు కాంగ్రెసు సభ్యులను చేర్చుచున్నారు.

సాయంత్రము 6 గంటలకు సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానామోదములు జరిగినవి. (మా విలేఖరి)

స్థానిక వార్తలు

దేశీయ ప్రార్థన సమావేశము:— రేపు ఉదయము 8 గంటలకు, చాకలిపేటలో వావిళ్ల వారి ముద్రాలయమునందు దైవప్రార్థన సలుపబడును.

రాకపోకలు:— రాజా సర్ వాసుదేవరాజా కొల్లెంగోడుగారు నిన్న రాత్రి కొల్లెంగోడునకు వెళ్లిరి.

శ్రీ ప్లెస్టిగారు ఫాక్టరీల ఇన్‌స్పెక్టరు నేటి ఉదయము నర ముద్రాసునకు వచ్చిరి.

నూతన పులియంతోపు యువకసంఘము:— పై సంఘము యొక్క ఆమావాస్యనాడు ఆదివారము ఉదయము 7-30 గంటలకు శ్రీ యస్. సత్యమూర్తి అయ్యరుగారి అధ్యక్షతను సభ జరుగును. శ్రీ నటరాజన్ గారు ఉపన్యసించెదరు.

మదరాసు శాసనసభ ఎన్నికలు:— పశ్చిమ గోదావరిజిల్లా మహమ్మదీయేతర మదరాసు శాసనసభ్యత్వమునకు, ఖాళీయైన స్థానములో ఏలూరు పురవాసులు శ్రీయుత మోతే నరసింహారావు జమీందారుగారు అభ్యర్థిగా నుందురని తెలియవచ్చుచున్నది.

హరికథా కాలక్షేపము:— వసంత హిందూ థియలాజికల్ హైస్కూల్ హాలులో 1930-వ సం|| ఫిబ్రవరి నెల 2-వ తేది ఆదివారం సాయంత్రం 4-15 గం|| శ్రీమత్ ఉ. వే. విద్వాన్ శ్రీరంగం శఠగోపాచార్యస్వామి వారిచేత భీష్మప్రతిజ్ఞ అను కాలక్షేపము జరిపింపబడును.

మైలాపూరు రసికరంజని సభ:— మైలాపూరు రసికరంజనిసభ వారి ఆధ్వర్యమున, మద్రాసు కాలేజి విద్యార్థులు శ్రీ రాజా సహాయార్థము సంగీతవినోద ప్రదర్శనము ఫిబ్రవరి 1వ తేదీని సాయంకాలము 5-30 గంటలకు మైలాపూరు రసికరంజనిసభ హాలులో జరుగును. నాటకము, సంగీతము, నృత్యము, ఇంద్రజాలము మొదలగు ప్రదర్శనలు జరుగును.

అంతర్వేది ఉత్సవమునకు వెళ్లెడు యాత్రికులకు హెచ్చరిక:— ఏలూరులోను, ఏలూరు తాలూకాయందు కలరా వ్యాధి తీవ్రముగా ప్రబలియుండుటచే అంతర్వేది ఉత్సవమునకు వెళ్లెడు యాత్రికులకు యీ అంటువ్యాధి తగులుటకు అవకాశమున్నది. కాన యీ ఉత్సవమునకు వెళ్లవలయు యాత్రికులకు ముందుగ ఆరోగ్యశాఖాధికారి యీ విషయము తెలుపుచూ హెచ్చరించుచున్నారు.

నారాయణ నంబూద్రిపాడ్ గారి స్థితి

తన అల్లుడు కే. అచ్యుతమీనన్ యను వాని చేత కత్తితో పొడువబడి గాయములందిన నారాయణన్ నంబూద్రిపాడ్ యం. యల్. సి. గారు జనరలు ఆస్పత్రియందు చెన్నుచి బడయున్నారు. అచ్యుతమీనను ఫిబ్రవరి 8 వ తేదీవరకు రిమాండులో నుంచబడెను. పోలీసువారు తర్వాత వాస్తవపు 4 వ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగారియెద్ద చార్జి పెట్టెదరు.

కీ|| శే|| ఆర్. కాశివిశ్వనాథ మొదలియార్ గారు

మద్రాసునందు ప్రసిద్ధికెక్కిన ముక్కుపొడి వర్తకులగు కేటూరు మరుమ్మగ మొదలియార్ పుత్రుడగు ఆర్. కాశీవిశ్వనాథ మొదలియారుగారు కొద్దిరోజులు దేహస్వస్థత కలిగి గత 28వ తేదీరాత్రి చనిపోయిరి. చనిపోవునప్పుడు వీరికి 63 యేండ్లుండెను. వీరు గౌరవ మేజిస్ట్రేటుగను తిల్లయినాయగరు దేవాలయము ధర్మకర్తగను నుండిరి. మరుమ్మగం ముక్కుపొడి అంగడిని వీరు స్థాపించిరి. వీరు తన భార్యను దత్తకొడుకును బంధుమిత్రవర్గమును దుఃఖమునకు పాల్జేసి గతించిరి.

యం. యస్. యం. రైల్వేపనివాండ్ర సంఘము:— యం. యస్. యం. రైల్వేపనివాండ్ర సంఘము యొక్క సాధారణసభ గత 29వ తేదీని పరమానందదాస్ భోలానాథ్ నత్రమున జరిగెను. ధనరాజ్‌గిర్ అధ్యక్షత వహించిరి. పై సంఘము మద్రాసుశాఖ కార్యనిర్వాహకవర్గమువారు గావించిన యీక్రింది తీర్మానములను యీ సభవారు ఆమోదించిరి (1) 1930 మార్చినెలలో మద్రాసుశాఖ వాంవత్సరిక సమావేశము జరుపుటకు తీర్మానించబడెను (2) శ్రీయుతులు ఎస్. కే. సుబ్రహ్మణ్యం, ఏ. యం. గోవిందరాజన్, వి. సుందరేశన్ గారు, అహ్వాన సంఘాధ్యక్షులుగను, ఆహ్వానసంఘ కార్యదర్శులుగను ఎన్నికయిరి కొత్తవారు ఎన్నుకొనబడిరి (3) కార్యనిర్వాహక సభ్యులుగా నుండునటుల తీర్మానించబడెను.

గవర్నరుగారి రాకను బహిష్కరింపుడు

ఏలూరు పౌరులకు శ్రీయుత మోతే నారాయణరావు జమీందారుగారి సందేశము

మన ఏలూరు పట్టణమునకు మదరాసు గవర్నరుగారు ఫిబ్రవరి 6 వ తేది వచ్చుచున్నారు. వీరి రాకను ప్రజలచే బహిష్కరింప చేయుటకై శ్రీయుత ఆత్మకూరి గోవిందాచార్యులుగారును, ఏలూరు నందలి యితర కాంగ్రెసువాదులును మిత్రులును నిశ్చయించుకొనిరని వినుట కెంతయు సంతసించుచున్నాను. జ్వరగ్రస్తుడనై గత పదిరోజుల నుండియు మదరాసులోనుంటిని. 6వ తేదినాటికి గాని యీలోపుగ గాని ఏలూరు రాజాలను. అందుచే వ్రాయుమగ బహిష్కారప్రయత్నములలో పాల్గొనజాలకుందులకు మిక్కిలి వగచుచున్నాను. అయినను ఏలూరు పౌరులు గవర్నరుగారి రాకను సంపూర్ణముగ బహిష్కరింతురనియే విశ్వసించుచున్నాను. సంపూర్ణస్వాతంత్ర్యసిద్ధాంతముతో గవర్నరుగారి రాకను బహిష్కరింపకుండ నుండజాలము. విదేశపరిపాలనా ప్రతినిధియగు గవర్నరుగారిని బహిష్కరించి ఏలూరు స్వాతంత్ర్యసంకల్పమును నిలబెట్టుకొనవలెనని పౌరమహాజనులెల్లరకు మనవిచేయుచున్నాను. ముఖ్యముగ వర్తకులందరు ఆనాడు దుకాణములు వస్నంటిని మూసివేసి హరతాళము జరుపవలెనని ప్రార్థించుచున్నాను.

మోతే నారాయణరావు.

మద్రాసు సిటీ కార్పొరేషన్ పాకీవాండ్లసంఘము

వచ్చే శనివారము 1-2-30 తేది సాయంకాలము 5-30 గంటలకు చింతాద్రిపేట నేపియర్ పార్కులో పై సంఘము యొక్క జనరల్ బాడి మీటింగు జరుగును. దీనిలో పుంజె కూడ్రీరు, డ్రైవర్లు, స్వీపర్లు, మైసు, నైట్ సాయిల్ బండి తోలువారు, మాసికూలీలు, ట్రైకేటు మున్నగువారు తప్పక రావలయును.

2-2-30 తేది ఆదివారము సాయంకాలము 5-30 గంటలకు మీటింగునకు రోడ్డుపనివారును డ్రైనేజిపనివారును పిల్లలు మొదలు స్త్రీపురుషవారును తప్పక రావలయును.

యన్. శ్రీరాములునాయుడు,

కార్యదర్శి.

యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసు పందెములు

స్త్రీల సింగిల్సు కడపటిపోటి

మిస్ కాక్‌రాన్ స్మిత్తు గెలుపొందెను

యస్. ఐ. ఏ. ఏ. వారి యాజమాన్యమున నిన్నటిదినము జరిగిన టెన్నిసు పందెములందు స్త్రీల సింగిల్సులో మిస్. కాక్‌రాన్‌స్మిత్తు, మిస్ గ్రహాము నోడించెను. మొదటి సెట్టు స్మిత్ కన్య సులభముగ గెలిచెను. రెండవసెట్టులో గ్రహాము కన్య 6-4 తో స్మిత్ కన్యను ఓడించెను. కుడి సెట్టు ఉత్సాహపూరితముగ నుండెను. ఉభయులలో జయమెవరిదో నిశ్చయింప వీలులేకుండెను.

తుట్టతుదకు 8-6 తో స్మిత్ కన్య గ్రహాముకన్య నోడించెను. గ్రహాముకన్య ఆడినఆట చాల అందముగ నుండెను. తలపై నుండి విసరివేయు సర్వీసు పుడుములు అడు సర్వీసులతో చాల నిపుణముగనుండెను. బాలును ఎచ్చట వేయదలచినదొ అచ్చట సూటిగా పడవేయుచు ప్రత్యర్థిని కంగారు చేయుచుండెను. స్మిత్ కన్య డ్రైవులందు మిగుల చాకచక్యము గలిగి గట్టిపట్టుదలతో వాడి సెట్టును గెలిచెను.

కాకరన్ స్మిత్ కన్య గ్రహాముకన్య నోడించెను. 6-1; 4-6, 8-6.

సింగారవేలు మిస్ హాడింగ్సన్ గార్లు క్రిష్ణసామి ముత్తుకుంటు గ్రాంటు పతిగార్ల నోడించిరి. 7-5 6-4,

గ్రాంటుకన్య సెసిల్ రాబిన్సనుసతి నోడించెను. 9-7 6-4.

కీ|| శే|| సే. వి. సూర్యకాంతమ్మగారు

శ్రీయుత డాక్టరు దూడల వెంకటేశ్వరరావుగారి కుమార్తెయగు సౌభాగ్యవతి సూర్యకాంతమ్మగారు కీయుదయము 9 గ 20 నిమిషలకు, 17 సంవత్సరముల చిన్న వయస్సున, స్వర్గస్థురాలైనదని తెలుపవలసి వచ్చినందుల కెంతయు విచారించుచున్నాము. చిరకాలము ఆంధ్రఆయుర్వేదఫార్మసీ మూలరం బొండుంటుగ పనిచేసియు, ఆయుర్వేద పునరుద్ధరణోద్యమమున కాంధ్రదేశమున విశేషసేవచేయు నట్టి వైద్యరత్న వెంకటేశ్వరరావుగారికి, సూర్యకాంతమ్మగారు ఏకపుత్రిక. ... ... గారికి ధర్మపత్ని. కొన్నిరోజులు జ్వరముచే బాధపడి నేటియుదయము మూర్ఛరోగముగ దివికేగుటచే వ్యాసావర్తమున వెంకటేశ్వరరావుగారికి సంభవించిన పుత్రికావియోగమును, వెంకటసుబ్బయ్యగారి ధర్మపత్నీవియోగమును సహింపజాలము. సౌభాగ్యవతి యాత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక.

దేశీయవార్తలు

ఢిల్లీలో ఇండ్లసోదాలు

ఢిల్లీ, జ. 29:—ఢిల్లీ పోలీసువారు నేడు మధ్యాహ్నము కొన్ని యిండ్లను సోదాజూచిరి "కాకోరియు" కేసుకు "ఫిలాసఫీ ఆఫ్ ది బాంబ్" అను పేరునఁ బ్రకటింపబడిన కరపత్రముల దొరికొనిరి. బలిదాను ముద్రణాలయము సోదాజేసిరి.

"నవశక్తి" పత్రికా విలేఖరి

బొంబాయిలోని నవశక్తి యను పత్రికావిలేఖరి నివాస మున పూనాలో పోలీసువారు సోదాజూచి హిందూస్థాను సోషలిస్టు రిపబ్లికను అసోసియేషను ప్రకటన ప్రతిని తీసికొనిరి అది పోలీసులవద్ద కొరకినదని ఆతను తెలిపెను. (అ. ప్రె.)

"బాంబు తత్వము"

హిందూస్థాను సోషలిస్టు రిపబ్లికను సంఘమువారి ప్రకటితమైన "బాంబు తత్వము" అనునది స్వాతంత్ర్యదినమునాడు పంచి పెట్టబడెను. లాహోరు ప్రభుత్వమువారు దీనిని నిషేధించి జప్తుచేసిరి. (అ. ప్రె.)

తూత్తుకుడి తాలూకా రాజకీయమహాసభ

తిరునల్వేలి, జనవరి 30:—తూత్తుకుడి తాలూకా రాజకీయ మహాసభ రెండవ సమావేశము ఫిబ్రవరి ... జరుగును. ఈ సభకు అధ్యక్షత వహింపవలయునని జె యస్. సేనగుప్త, వారిమను, పట్టాభి సీతారామయ్యగార్లలో నొకరిని కోరవలయునని సన్మానసంఘము వారు తీర్మానించుకొనిరి. (ఫ్రీ. ప్రెస్.)

జ్ఞానరంజన నియోగిగారు

విడుదల యగుట

వేరొక కేసు వాయిదాబడుట

కలకత్తా, జన 29:—కాంగ్రెసులో ముఖ్య ప్రచారకుడగు జ్ఞానరంజన నియోగిగారు విప్లవ వంగరాష్ట్రము అను గ్రంథము ప్రచురించినందుకు రాజద్రోహపు నేరముక్రింద విచారింపబడిన పిదప కేసు ప్రధాన ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగారిచే విడుదల చేయబడిరి. ముద్రాపకుడగు దిగంబరునకు 3 నెలలు లేదా 500 రూపాయలు కట్టి రెండేండ్లు బాగా ప్రవర్తించవలెనని మేజిస్ట్రేటుగారు విధించిరి. నియోగిగారు వంగరాష్ట్రవిప్లవమును గూర్చి యుపన్యసించినందుకు తేలిన కేసు ఫిబ్రవరి 10 వ తేదీకి వాయిదా వేయబడెను. రాజరాజాపాస్కు వందు దేశబంధు వార్షికోత్సవమున ఉపన్యసించినందుకు గల రాజద్రోహపు కేసునందు ఒక సంవత్సరము శిక్షింపబడెను. దీనిపై అపీలు విచారణ యగుచున్న రెండవకేసు వాయిదా వేయబడెను. (ఫ్రీ ప్రె.)

జాతీయపతాకోత్థాపనము

విద్యార్థులకును, విద్యాలయాధికారులకును వంగదేశమందంతటను సంఘర్షణ

బంకూరాలో మాత్రము జ్ఞానమార్గ మవలంబింపబడుట

కలకత్తా, జనవరి 31:—జాతీయ పతాకోత్థాపనమును గురించి, వంగదేశము నందలి పలుస్థలములలో, స్వాతంత్ర్య దినోత్సవమునాడు విద్యార్థులకును, విద్యాలయాధికారులకును సంఘర్షణ జరిగియుండె నను వార్తలందుచున్నవి.

రాజషాహీలో

జనవరి 26 వ తారీఖున తమ వసతిగృహముపై జాతీయపతాకను నెలకొల్పినందులకై, రాజషాహీ 'విద్యార్థిగృహము' లోని ఆరుగురు విద్యార్థులనుండి జరిమానాలు గొట్టబడిరి.

ఆపటము, ఆపటము!

కాని, బంకూరాలో నింతకన్నా నధిక పరిస్థితులే ప్రబలియుండెను. అచ్చటి ప్రభుత్వ పాఠశాల వసతిగృహములో విద్యార్థులు జాతీయపతాక నెత్తిరి. కాని, వసతిగృహాధికారులు దానిని తీయించి వేసిరి. పిమ్మట ప్రధానోపాధ్యాయుల వద్దకు విద్యార్థిరాయబారము ముందుకు పోవలగా, వారు విద్యార్థుల కోర్కెను మన్నించిరి.

తిరుగా జాతీయ పతాక మెగిరెను. (ఫ్రీ ప్రె.)

బందబిల్లా సత్యాగ్రహము

పోలీసువారు చరవస్తువుల్నింటిని జప్తుచేయుట

ఉద్యమము అత్యుత్సాహముగ జరుగుట

జెస్సూరు, జనవరి 30: జెయిలులోనున్న నాయకులను జూడవచ్చిన రామనాథ చౌదరిగారు, బందబిల్లా పన్నుల నిరాకరణ సత్యాగ్రహోద్యమ ప్రస్తుత నాయకునిపై 144 సెక్షను ప్రయోగింపబడెను. ఉద్యమము అత్యుత్సాహముతో సాగుచున్నది. స్వాతంత్ర్య దినోత్సవము యిచ్చట ఘనముగ జరిగెను. జెయిలులోనున్న సత్యాగ్రహోద్యమ నాయకుడగు బిజోయిరాయిగారి తల్లి నాయకురాలుగనుండి హిందూస్త్రీలను, మహమ్మదీయ స్త్రీలను జాతీయపతాకములతో ఊరేగించెను.

ప్రజలు పన్ను చెల్లించునట్లు నిర్బంధించుటకై పోలీసువారు నిత్యము వాడుకొనుచున్నట్టి వస్తువులనుగూడ జప్తుచేయుచున్నారు. (ఫ్రీ ప్రె.)

కోర్టువారి ఆజ్ఞ తిరస్కరింపబడుట

"దేవుడు వరమిచ్చినా, పూజారి యీయడు!"

కలకత్తా, జనవరి 30:—'కాకోరి రాజాంగ్రం' అను పుస్తకమును ప్రకటించుటలో రాజద్రోహనేరము చేసినందుకు నిర్మల్ గుహగారు శిక్షింపబడియుండిరి. వీరిని ప్రత్యేక తరగతి ఖయిదీగా పరిగణించి, యూరపియను ఖయిదీలకు సౌకర్యముల నిచ్చి గౌరవింపవలయునని వీరిని శిక్షించిన యధికారి యాజ్ఞాపించియుండెను. కాని, వీరిని మామూలు ఖయిదీమాదిరిగానే పరిగణించుచున్నారని 'లిబర్టీ' పత్రికకు తెలియుచున్నది.

ఇతర దృష్టాంతములు

'స్వాధీనత' పత్రికా సంపాదకులు సరత్ చంద్ర దత్తాగారి విషయమునను, రామచంద్ర దూబేగారి విషయమునను కూడా నట్లే జరిగినదని తెలియుచున్నది. వీరిరువురును కూడా రాజద్రోహనేరమునకే శిక్షింపబడియుండిరి.

ఆచార్య సేనగుప్తగారు మిక్కిలి స్వస్థులుగా నుండుట

రాజద్రోహనేరమునకై ఒక సంవత్సరము కఠినశిక్షను పొందిన ఆచార్య నృపేంద్రచంద్ర బెనర్జీగారి ఆరోగ్యము మిక్కిలి బాగుగా లేదని వార్తలు తెలుపుచున్నవి. (ఫ్రీ ప్రె.)

డక్కాలో హిందూమహమ్మదీయుల కొట్లాట

అల్లరులు జరుగుచున్నవి—పాఠశాలలు మూయబడినవి

డక్కా, జనవరి 30:—నేటిదినము ఉదయము గండేరియాలో హిందువులకు, మహమ్మదీయులకు మరల కొట్లాట జరిగినవి. ఒక హిందువునకు బలమగు గాయములు తగిలినవి. ఇద్దరు మహమ్మదీయులు అరెస్టుచేయబడిరి. హాస్టలుకు సర్కారు అనుమతినిచ్చిన తరువాత బలమగు గాయములు తగిలినవి ఒక హిందువిద్యార్థి సైకిల్‌పై అంగడికి పోవుచుండ చాకులతో కొంతమంది మహమ్మదీయులు అతనిని ఎదిరించిరి. పాఠశాలలన్నియు మూయబడినవి. అచ్చటచ్చట ఇంకను అల్లరులు జరుగుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి. శాంతిస్థాపన సంఘమువారి వాలంటీర్లు రాత్రిపూట అల్లరి జరిగిన ప్రదేశములందు కాపలా కాయుచున్నారు. కొన్ని విద్యార్థులు స్పెషలు కానిస్టేబిలులుగ నియమింపబడిరి. భయమువల్ల ఎన్నోకుటుంబములవారు డక్కానుండి గ్రామాంతరములకు పోవుచున్నారు. (అ. ప్రె.)

వారములో రెండుసారులు అగ్నిప్రమాదము

బొంబాయి ప్రత్తి మిల్లులలో నష్టము

బొంబాయి, జనవరి 30:—నేవారి కాటను మార్కెటునందు తిరిగి అగ్నిప్రమాదము నేడు దహనము కలిగించెను. మొన్నటిదినమే యిచ్చట అగ్నిప్రమాదమువలన ఒక లక్ష రూపాయల విలువగల ప్రత్తి తగులబడెను. నేడు రూ. 80 వేల నష్టము. ఇరువురందు ప్రధ్యానాగారికే నష్టము కలిగెను. (అ. ప్రె.)

అధినివేశ స్వాతంత్ర్యమా? సంపూర్ణ స్వాతంత్ర్యమా? ఏది మంచిది?

అని, విద్యార్థులు చర్చింపరాదు

కరాచీలోని కాలేజి విద్యార్థులను కళాశాలాధికారులు దండించుచున్నారు

కరాచీ, జనవరి 30.—కరాచీలోని సింధుకళాశాలలోని విద్యార్థులు తమ కళాశాలలో విద్యార్థి సమాజమునందు విద్యార్థులు "అధినివేశ స్వాతంత్ర్యమా? సంపూర్ణ స్వాతంత్ర్యమా? ఏది యుక్తమైనది?" అను విషయమై చర్చింపదలచిరి. కాని కళాశాలాధికారులు యీ విషయమై చర్చింపగూడదని నిషేధించిరి. అందువల్ల విద్యార్థులు సమ్మె చేయవలెననియు తమ సమాజములలోని కార్యనిర్వాహకులందరు సదరు సమావేశమునకు రాజీనామా దాఖలు చేసిరి. విద్యార్థులు తమ విద్యార్థి వసతిగృహము మీద జాతీయ పతాకను స్వాతంత్ర్యోత్సవదినమున ప్రతిష్ఠించినందుకును సమ్మె చేయనుండినందులకును విద్యార్థులకు తీరిగా శిక్షించవలెనని నిర్ణయించుటకై కళాశాల పరిపాలనాధికారులు శనివారమునాడు (1-2-30) తేదిని సభ చేసెదరు. (ఫ్రీ ప్రె.)

లిబరల్‌పక్షమువారి ప్రచారము

పార్టీ ఆశయములో ముఖ్యమగు మార్పులు

బొంబాయి, జనవరి 30:—పశ్చిమభారత లిబరల్ పార్టీవారి కార్యనిర్వాహకవర్గము, గతవారము తమ సభకు జరిగిన అంతరాయము వలన కల్పించిన స్థితినిగూర్చి విచారించుటకు నిన్న సమావేశమయ్యెను. సభలో చర్చలవలన పార్టీ ఆశయములలో ముఖ్యమగు మార్పులు జరుగుట విశేషము. "అభివృద్ధి గోరు ప్రజల యభిప్రాయములకనుగుణ ఈ పార్టీవారి యాశయములుండును." అని ఆశయములో స్పష్టముగా నిర్వచింపబడినది. ఈ మార్పుయొక్క ప్రాముఖ్యతను లిబరల్ పార్టీ నాయకులనేక్కు చెప్పిరి.

లిబరలు పార్టీవారు ప్రభుత్వమువారి మిత్రవర్గములో వారు కారని సర్ ఫిరోజ్ సేత్నాగారు చెప్పిరి.

సర్. చిమన్‌లాల్ సెతల్‌వాడ్

స్వాతంత్ర్యమెంతత్వరలో అనివార్య ప్రతిపత్తిని స్థాపించుటవలననే కలప్రజలకు కాదని, వృత్తిని కలుగజేయునని సర్ చిమన్ లాల్ సెతల్ వాడ్ గారు చెప్పిరి. విరుద్ధకముగా ప్రవర్తించుట ప్రస్తుతస్థితిని ఇంకింత క్లిష్టము చేయునుగాని తగ్గింపదని వారనిరి.

అనంతృప్తికి కారణములు ఆర్థికములు

దేశములో కలిగిన అసంతృప్తి ఆర్థిక కారణములవలన కలిగినదనియు, భారతదేశముయొక్క వ్యాపారమును, పరిశ్రమలను రక్షించుటయందు ప్రభుత్వమువారు చేయుచున్న అలక్ష్యము భారతదేశములోను, ముఖ్యము బొంబాయి రాష్ట్రములోను చాల అనర్థదాయకముగా పరిణమించుచున్నదనియు, సర్ కౌస్జీ జహంగీర్ గారు చెప్పిరి. రానున్న ఆర్థికపట్టికలో ఆ వృద్ధి ... నియు, ఈ ప్రయత్నమును ప్రజలు తీవ్రముగా ప్రతిఘటింపవలెననియు వారనిరి. (అ. ప్రె.)

అఖిలపక్షసమావేశము

సప్రూగారు పార్టీనాయకులతో సంప్రదించుట

ఢిల్లీ, జనవరి 30:—అఖిలపక్ష సమావేశమును జరుపు విషయమై సర్ తేజబహదూర్ సప్రూగారు హిందూనాయకులతోను, మహమ్మదీయ నాయకులతోను, సంప్రదించిరి. హిందూనాయకులలో యమ్. ఆర్. జయకర్, యన్. సి. కేల్కర్, డాక్టరు బి. యస్. మూంజీగార లుండిరి. మహమ్మదీయ నాయకులలో జిన్నా, సర్ జుల్ఫికర్ అలీఖాన్ మౌలానా మహమ్మద్ యాకూబ్, గజ్నవీ, నవాబ్ ఇస్మాయిల్ గారలుండిరి. నాయకులందరు ... మతసమస్యా పరిష్కారమునకు సాయకారముగా మంచి యవకాశములు చర్చింపబడెననియు తెలియుచున్నది. ఢిల్లీలో అఖిలపక్ష సమావేశము జరుగుటకు ముందు ఫిబ్రవరి ఆఖరువారములో నన్ని పార్టీల నాయకుల సమావేశ మొకటి జరుగును.

తేజబహద్దూర్ సప్రూగారు అలహాబాదుకు పోయిరి. (అ. ప్రె.)

బందమిలా సత్యాగ్రహోద్యమము

బందబిలాకు వెళ్లరాదని

జ్ఞానానందస్వామిగారి ఉత్తరువు

నలుగురు సత్యాగ్రహులకు 14 నెలల శిక్షలు

జెస్సోర్, జనవరి 30:— బందమిలా సత్యాగ్రహోద్యమమును [illegible]

[illegible]

పన్నుల వసూళ్లకు ప్రతిబంధకము [illegible]

[illegible] (శ్రీ ప్రె)

లాలా ధునిచందుగారికి అవమానము

లాహోరు న్యాయవాదుల తీవ్రఖండనము

లాహోరు, జనవరి 30.— లాహోరు [illegible]

[illegible]

ఉపసంఘముయొక్క నియామకము

[illegible]

[illegible] (శ్రీ ప్రె)

వంగరాష్ట్రముపై ఎన్నికలు

కలకత్తా [illegible] బాబుగారు ఎన్నుకోబడుట

కలకత్తా, జనవరి [illegible]

[illegible] (శ్రీ ప్రె)

ఆరో లడుగంటిరివి

రాజకీయ [illegible] యుపన్యాస ఫలితము

పూనాలో [illegible] కరుగారి యుపన్యాసము

పూనా, జనవరి 30:— [illegible]

[illegible]

[illegible] (ఆ ప్రె)

మీరట్ కుట్రకేసు ముద్దాయిల తరఫున వాదించుటకు శ్రీనివాస అయ్యంగారు గారు కోరబడుట

వారి ప్రతిస్పందనము

[illegible]

[illegible] (ఆ ప్రె)

చిందరు [illegible]

S. C. 222/29

Between

[illegible]

And

[illegible]

[illegible]

వి [illegible], వాది అడ్వొకేటు.

12 ఏండ్ల బాలునికి, ఇద్దరుభార్యలు!

[illegible] వివాహమైన కొలదిదినములలో బాలుడు మరణించెను

[illegible]

[illegible]

[illegible] (శ్రీ ప్రె)

[illegible]

[illegible]

[illegible]



నౌకాసమావేశము

లండనులో జరుగుచున్న నౌకాసమావేశము, మొదట వివిధదేశప్రతినిధుల ప్రసంగములతో ప్రారంభమయ్యెను. పిమ్మట రహస్యముగ సంప్రతింపులు జరిగెను. వీనివలన అనుకూలమగు ఒడంబడిక కుదురుటచే, మరల బహిరంగసమావేశము నిన్నటిదినము ప్రారంభమయ్యెనని, ప్రకటింపబడెను. కాని, నిన్నటి సమావేశములో జరిగిన ప్రసంగముల గాంచిన, ఒడంబడిక కుదురలేదనియు, భిన్నాభిప్రాయభేదములు చాల ప్రబలియున్నవనియు, గ్రహింపవచ్చును. ఫ్రాన్సు, ఇంగ్లాండు, ఇటలీదేశముల ప్రతినిధులు తమతమ సూచనలను తెలిపిరి. ఫ్రెంచివారు ప్రపంచమున నుండవలసిన నౌకల గరిష్టపు తూకమును నిర్ణయింపవలెనని కోరిరి. బ్రిటీషువారు ఏయేరకపునౌకలెన్నెన్ని యుండవలయునో నిర్ణయింపవలెనని కోరిరి. ఇటలీవారు దామాషాను నిర్ణయింపవలెననియు, ఏయేదేశములకెన్నెన్ని నౌకలుండవలయునో నిరూపింపవలెననియు, కోరిరి. ఈ విషయమై సంప్రతింపులు జరిగెనుగాని, నిర్ణయము కుదురలేదు. ప్రతిదేశమును తన యిబ్బందులను తెలుపుచుండెను. ఈ ప్రపంచక్షేమదృష్టితో ఈ సమస్యను నిర్ణయించుటకెవరును బూనినటులదోచదు. ఇటలీ ప్రతినిధియగు సీనియర్ గ్రాండీగారు ఫ్రెంచి బ్రిటీషు దృక్పథములందు విశేషభేదములేదనియు, తాము సూచించిన ప్రశ్నలే ముఖ్యములనియు, అవి నిర్ణయమయినగాని, ఈసమస్య పరిష్కారముగాదనియు, స్పష్టపరచిరి. దామాషాయు, గరిష్టనౌకాసంఖ్యయు నిర్ణయము గావలయునని వారు కోరిరి.

అమెరికన్ప్రతినిధి యగు స్టిమ్సనుగారు తాత్కాలికముగ చిక్కుదీర్చిరి. ఫ్రెంచివారును, బ్రిటీషువారును గలసి సూచించిన ఏర్పాటులను, వివిధ నౌకాదళ ప్రతినిధులు గల యొక కమిటీకి పరిశీలనకై పంపవలయుననియు, ఆకమిటీవారు తమరిపోర్టును నౌకాసమావేశమువారికి బంపవలయుననియు, ప్రతిపాదించిరి. తీర్మానము తుదకామోదింపబడెను. ప్రశ్నకయినను కమిటీ నేర్పరచి, భారమును తొలగించుకొనుట సులభము. ఇందువలన కాలయాపనదప్ప వేరలాభము గలదాయను సందియము జనించును. మరల బహిరంగసమావేశమెన్నడు జరుగనో తెలియదు. నౌకాసమావేశమువారు మున్ముందుగ తమ ఆదర్శమును నిర్ణయించుకొని, దానిని జేరుటకు సాధనముల వెదకినచో, ఎక్కుడుప్రయోజన ముండెడిది. ఈ సమావేశమున జేరిన జాతులు కెల్లాగు ఒడంబడిక నంగీకరించియుండుటచే, యుద్ధమికమీద జరుగదను పూర్ణవిశ్వాసముతో నిశ్చయముగ బూనుకొనుట యవసరమై యుండెను. అందుకు మారుగ వీరు స్పర్థను గనబరచి, పరస్పరానుమానములతో చర్చలను ప్రారంభించిరి. యుద్ధమికమీద గూడ జరుగునను నూహ నాధారముగ జేసికొని, తమకు గావలసిన నౌకలగూర్చి వివిధజాతుల ప్రతినిధులును మున్ముందు చెప్పదొడంగిరి. తమకు వలసరాజ్యములు చాల గలవనియు, గొప్ప సామ్రాజ్యము గలదనియు, తమ ప్రజలు ప్రపంచమందంతటను వ్యాపించియున్నారనియు, అందుచే సముద్రరక్షణ తమకు ముఖ్యాధారమనియు, ఈ మిదివరకే నౌకలను చాల తగ్గించియున్నారమనియు, అనుకూలమగు ఒడంబడిక కుదురని పక్షమున స్వరక్షణార్థమై నౌకా బలమును తగ్గింపజాలమనియు, బ్రిటీషువారు పలికిరి. ఫ్రెంచివారును తమకాలనీలు ప్రపంచమందంతటను గలవనియు, వీని రక్షణకు తగిన నౌకాదళమవసరమనియు, చెప్పిరి. సముద్రమే తమకు మూలాధారమనియు, తాము కాపాడవలసిన సముద్రతీరము చాల గలదనియు, తమనౌకలందుచే తగ్గింప వీలు లేదనియు, ఇటలీవారు తెలిపిరి. ఇంగ్లండుతో పాటు తమకు సమానమగు నౌకలుండవలయుననియు, అట్టిస్థితి యేర్పడిన పిమ్మట తగ్గుదల గూర్చి యోచింపవచ్చుననియు, అమెరికావారు తెలిపిరి. న్యూజిలెండు ఆస్ట్రేలియాలు గూడ తమ బ్రూవశ్యకతను చాటెను. ఇట్టి దృక్పథము ప్రబలుచుండునంతవరకు నూతనముగ నియమింపబడిన కమిటీవారయినను, వివిధాభిప్రాయములకును సమన్వయము కుదర్చగలరని తోచదు. ఏజాతి యయినను, ఇన్ని నౌకలకన్న నెక్కువసంఖ్య నుంచుకొనరాదను నిర్ణయము జరిగి, అట్టి నిర్ణయమునకు వివిధ జాతులును కట్టుబడి యుండుచో, ప్రపంచశాంతి సుస్థిరముగ నెలకొనగలదు. అంతియ గాని ఎవరి అక్కరలను వారు తెలుపుచు, యుద్ధబహిష్కారముపట్లను ప్రపంచశాంతి పట్లను గాఢవిశ్వాసమును గనుపరుపనియెడల, ఈ వ్యవహారము పరిష్కారము గాజాలదు. సంపూర్ణత్యాగముమీదనే ఈ సమస్య సాధారపడవలయును. స్వార్థదృష్టి ప్రబలునంతవరకు నౌకల పోటియే జరుగునుగాని, నౌకల తగ్గింపు జరుగజాలదు. ముందుగ నైతికసూత్రమును నిరూపించి, దానిపై ఆయుధవిసర్జనము నాధారపరుపవలయును. వాయువిమానవిర్ణయమున కయినను, సైనికనిర్ణయమున కయినను యిది తప్ప వేరుమార్గము గనుపింపదు.

అల్పసంఖ్యాకసంఘసమావేశము

దేశమునందు జాతీయపక్షములు నూతనముగ నేర్పడి, సహాకారపద్ధతి నొకవంక నవలంబింపజూచుచుండ, యూరపియనుసభ్యుల యనుగ్రహము వలన అల్పసంఖ్యాకసంఘముల నన్నిటిని వేరుజేసి, ప్రత్యేకపక్షము నొకదాని నేర్పరచుటకు యత్నములు జరుగుచున్నవి. రౌండుటేబిలు సమావేశమునందు దేశస్వాతంత్ర్యమునకు సంబంధించిన ప్రశ్నలు వెనుకబడి, వివిధసంఘముల హక్కుల విషయమై వివాదములు జరుగకపోవవు. కలనల్ గ్రాఫర్డు, కలనల్ గిడ్నీ, ఫజలు రహింతుల్లా, యం. సి. రాజా, ఇవరెండు భాటక్షిగార్లు గూడి అంతరంగికసమావేశమును ఢిల్లీలో జరిపి, వేరొకపక్షమును నేర్పరచుటకు బూనుకొనిరనియు, పెద్దసమావేశమును ముందు జరిపెదరనియు, వార్తలు తెలుపుచున్నవి. అల్పసంఖ్యాక సంఘముల దురభిమానమును పురికొల్పి, అధిక సంఖ్యాక సంఘ ప్రయత్నముల కడ్డు కలిగించుటకు గ్రాఫర్డు ప్రభృతులు సలుపుచున్న ప్రయత్నములకు కారణమును కనిపెట్టవచ్చును రౌండుటేబిలు సమావేశమునందు భారతీయులలో ఐకమత్యము గాని సంఘీభావము గాని లేదని చూపుటయే వీరి ముఖ్యాశయము. ఇట్టిసమావేశమును ప్రాజ్ఞులెల్లరు బహిష్కరించి, నిజమగు స్వరాజ్యము లభించువరకు వేచియుండుట యవసరము. రాజప్రతినిధిప్రసంగము గూర్చి గాంధిమహాత్ముడు వ్యాఖ్యానము చేయుచు, స్వరాజ్యసిద్ధికి పిమ్మట ప్రజలలో నైకమత్యము దానియంతటదియే కుదురు ననియు, పరాధీనస్థితి నిలిచియుండునంతవరకు భేదభావములు ప్రబలుచునే యుండు ననియు, సూచించిరి. యూరపియను ప్రతినిధులు మదరాసు శాసనసభలో గూడ ప్రత్యేకనియోజకవర్గములను స్థాపింపవలయునని పట్టుదల జూపుచున్నారు. ప్రస్తుతస్థితిలో జాతీయభావవ్యాప్తి నరికట్టుటకు, వీరు గావించెడి ప్రయత్నములు కొంతవరకు సఫలమయినగావచ్చును. కాని, దేశభక్తినే ప్రధానముగ నెంచునంతవరకు, భారతీయులమధ్య జీలిక గలుగజాలదు. స్వల్పలాభములను విడనాడి, దేశశ్రేయమునే ముఖ్యమని యెంచునంతవరకు, వైషమ్యములు పొడసూపజాలవు. రౌండుటేబిలు సమావేశము వలన, స్వరాజ్యము లభింపదనియు, స్వల్పలాభములు చేకూరిన చేకూరవచ్చుననియు, విదితమగుచున్నది. ఇట్టిస్థితిలో వివిధసంఘములవారును తమతమ పాళ్లకొరకై పోరాడి, రౌండుటేబిలు సమావేశమునందు పరిహాసాస్పదముగ ప్రవర్తించుట కవకాశము గలదు. భోపట్కరగారు పూనాలో నుపన్యసించుచు ఢిల్లీ ప్రకటనపు షరతులు నిరాకరింపబడుటచే రౌండుటేబిలు సమావేశమును బహిష్కరింపవలెననియు కాంగ్రెసు సభ చేసిననిర్ధారణము నామోదించుట యవసరమనియు తెలిపిరి. డా. కేళకరుగారు గూడ లండను సమావేశబహిష్కారమవసరమని తెలిపిరి. లిబరలు సహకారవాదులు సయితము రౌండుటేబిలు సమావేశమును బహిష్కరింపవలసిన యవసరమును గ్రహించుట సమంజసము. ఇటులజరుగుచో, విభేదవాదులతంత్రములకు అవకాశము దప్పి, స్వాతంత్ర్యసిద్ధి త్వరితముగ చేకూరుటకు వీలగును.

ఆచరణలో అధినివేశస్వాతంత్ర్యము

ఆచారణలో అధినివేశస్వాతంత్ర్యము హిందూదేశమున యిదివరకే కలదని, ఇండియామంత్రిగారు కామన్సుసభలో నిదివరకు చెప్పియుండిరి. భారతశాసనసభాధ్యక్షుని అభీష్టమునకు వ్యతిరేకముగ పోలీసుదళమును నిలిపి, అధ్యక్షుని త్రోసిరించుట, అధినివేశస్వాతంత్ర్యమగునా? ఇంతవరకీ విషయము పరిష్కారము గాకుండుట జూడ, అధినివేశస్వాతంత్ర్యము అమలులోనున్నదని చెప్పుట కెవరయినను సాహసింపగలరా? కామన్సుసభలో, అధ్యక్షుని యుత్తరువే కొనసాగుచుండ, పోలీసువారి శక్తి సభాభవనములోనికి రానీయకుండగ, భారతశాసనసభలో విరుద్ధపద్ధతి ఏల అవలంబింపవలెను?

కావున్నసభలో అధ్యక్షుని యధికారమున కేరితిని భంగముకలుగుటకు సాధ్యమయ్యెడిదా? హిందూదేశమునకు కొన్ని అంతర్జాతీయ సమావేశములలో ప్రాతినిధ్యమిచ్చినమాత్రాన, అయ్యది అధినివేశస్వాతంత్ర్య మగునా? ఈ సమావేశములో హిందూదేశాభిప్రాయము వెలువడుటకు వీలు గనుపించకున్నది. భారతీయులచే ఎన్నికొనబడు ప్రతినిధులీ సభకు వెడలుట లేదు. ప్రభుత్వప్రతినిధులు ప్రభుత్వాభిప్రాయమును వెలిబుచ్చుచు, బ్రిటిషు ప్రతినిధులవోట్ల సంఖ్యను పెంచుచున్నారు. అంతియగాని దేశాభిప్రాయమును వ్యక్తపఱచుట లేదు. అంతర్జాతీయసమస్యల నిర్ణయమునకు, భారతదేశ మిసుమంతయు తోడ్పడజాలకున్నది. లండనులో నిపుడు జరుగుచున్న నౌకాసమావేశమునకు హిందూదేశప్రతినిధి గూడ వెడలెను. ఇండియా హైకమిషనరగు ఛటర్జీగారిందుకు గాను నియమింపబడిరి. వివిధ దేశ ప్రతినిధులును తమ తమ యభిప్రాయములను దెల్పిరి గాని, హిందూదేశప్రతినిధి మాత్రము మౌనము వహించి యూరకుండెను. హిందూదేశమునకు నిజమగు స్వాతంత్ర్యము లభించినగాని, వెలుపల జరుగుసభలలో దేశాభిప్రాయము వెలువడుటకు గాని, ప్రపంచ క్షేమమునకు ఈ దేశము తోడ్పడుటకుగాని, వీలు గలుగదని, స్పష్టమగుచున్నది.

బొంబాయి మితవాదసమావేశము

బొంబాయి మితవాద సమావేశమువారు ఇనుక బహిరంగసభ జరిపిరిగాని, ఆసభలోనే పూర్ణ స్వరాజ్య తీర్మానము మామోదింపబడుట తటస్థించెను. మరల నొకసభ జరుపుటకు వీరు నిశ్చయించిరి. తాము దేశాభివృద్ధి గోరువారితో సహకరించెదమని, వీరు ప్రకటించిరి. సర్ సెతల్వాడు గారి యభిప్రాయములు ప్రజలలో సంచలనము కలుగజేసెను. మితవాదులు ప్రభుత్వమువారి యనుచరులు గారని, సెత్నాగారు నుడివిరి. దేశములో శాంతిని నెలకొల్పి తృప్తినిగలిగించుటకు, అధినివేశస్వాతంత్ర్యమును వెంటనే ప్రసాదించుటదప్ప వేరుమార్గము లేదనియు, నిర్బంధనములు పరిస్థితులను చక్కబరచుటకు మారుగ మరింత విషమము గావించుననియు, సర్ సెతల్వాడుగారు నుడివిరి. ఆర్థికస్థితిని చక్కబఱచిన గాని ప్రయోజనము లేదనియు, మరల పెచ్చుపన్నులను విధించెదరనువందతి నిజమగుచో అశాంతి పెరుగుననియు, సర్ జహంగీరు గారు నుడివిరి. వీరి ప్రసంగములు అనుకూలముగ నున్నను, రౌండుటేబిలు సమావేశము ద్వారా అధినివేశ రాజ్యము లభింపదన్ని స్పష్టమగుటచే, దానిని పొందుటకు ఏ కేమిప్రయత్నముల గావించెదరో తెలుపలేదు. ఆ విషయమును వీ రాలోచించి నిర్ణయింపనంతవరకు, మితవాదులకోర్కెలు గాలిమూటలగును. వీరి ప్రతిపాదనముల కట్టి విలువ యుండజాలదు.

పరిశ్రమలకు సహాయము

పరిశ్రమల సహాయచట్టమునందు, పారిశ్రామిక మంత్రిగారు నిన్నటిదినము ప్రవేశపెట్టిన సవరణ కడు మితమయినది. పరిశ్రమయొక్క నికరపు విలువతో సమానమగు ఋణమును ప్రభుత్వమువారొసగవచ్చునను సవరణను మంత్రిగారు ప్రతిపాదించిరి. పారిశ్రామికవిషయములందు దేశము శైశవావస్థయందున్న సమయమున, పరిశ్రమల కింత ధనసహాయము గావించినను అధికమని యనిపించుకొనదు. ఇప్పుడు పరిశ్రమల సహాయ చట్టము ద్వారా ఒసగబడుచున్న సహాయ మత్యల్పము. సవరణచట్టమును యూరపియను ప్రతినిధులగు వుడ్డుగారును జేమ్సుగారును ఎదిర్చియుండుట మిగుల శోచనీయము. భారతీయపరిశ్రమలకు సహాయము చేకూరుట వీరి కిష్టములేదని స్పష్టమగుచున్నది. పదివేలకన్నను ఎక్కువమొత్తము నీయగూడదని, వుడ్డుగారు గోరిరి. తుదకు నలువదివేలకన్నను హెక్కువమొత్త మీయగూడదను, తీర్మానమామోదింపబడెను. ఇట్టిహద్దును నిర్ణయించుట ఏమాత్రము భావ్యముగ దోపదు. జపానుదేశము పరిశ్రమలందు విశేషాభివృద్ధి గాంచుటకు, ప్రభుత్వప్రోత్సాహమే కారణమయ్యెను. అట్టిప్రోత్సాహము హిందూదేశమున చేకూరవలయుననిన, స్వరాజ్యము లభించువరకు వేచియుండవలెనని తోచును.

ఫెన్నరు బ్రాక్వేగారు: హిందూదేశము

ఫెన్నరు బ్రాక్వేగారు అమెరికాలో పర్యటనము సలుపుచు, హిందూదేశమును గూర్చి కూడ ముచ్చటించుచున్నారని విదేశవార్తలు దెలుపుచున్నవి. లేబరు ప్రభుత్వమువారు హైందవసమస్యను తృప్తికరముగ పరిష్కరించెద రను ఆశను వీరు వెలిబుచ్చిరి. ఇది జరగనిచో, పరిస్థితులు విషమమగుననియు, తీవ్ర నిర్బంధములు జరుగుననియు, ఇండియా ఇంగ్లండుల సంఘర్షణము అనర్థహేతువగుననియు, అట్టి సమయమున స్వతంత్ర లేబరుపక్షమువారు బహిరంగముగ భారతీయుల కండగ నిలిచెదరనియు, బ్రాక్వేగారు నుడివిరి. అంతదూరమువరకు వేచియుండక, స్వతంత్ర లేబరుపక్షమువారు భారతీయులకు వెంటనే న్యాయము గలిగించుట కేల తోడ్పడగూడదో తెలియదు. సైమను కమిషను బహిష్కారమున కేమి, తక్షణ అధినివేశ స్వాతంత్ర్యసిద్ధి కేమి, వీ రేల తోడ్పడియుండలేదో తెలియదు. పరిస్థితులు చేయిజారినపిమ్మట, వీరు తోడ్పడినను తోడ్పడకున్నను నొక్కటే యగును. మొత్తముమీద లేబరుపక్షమువారు అనుకూలావకాశమును కోల్పోయిరనుటకు సందియము లేదు. వీరు పిమ్మట పశ్చాత్తాపము చెందిన ప్రయోజన ముండదు.

స్పెయిను దేశస్థితి

స్పెయిను దేశము నింతవరకు నిరంకుశముగ పరిపాలించిన, డిరివిరాగారు ప్రధానమంత్రిపదవికి రాజీనామా నిచ్చినను, ప్రజలలో తృప్తిగలిగినటుల దోపదు. వీరిస్థానమున మరియొక సైన్యాధిపతి పాలనాధికారము వహించెను. స్పెయిను దేశము ప్రజాపరిపాలనమును కోరుచున్నది. అంతియగాని, ఒక నిరంకుశాధికారి స్థానమున వేరొక నిరంకుశాధికారిని కోరుటలేదు. ఈ సంగతిని ప్రజలు స్పష్టముగ వెలియజేసిరి. నూతనమంత్రిగారు ప్రజల యశాంతి నణచివైచుటకు నిర్బంధములను ప్రయోగింప నిశ్చయించిరి. కాని, యిట్టిమార్గములవలన వీరి యభీష్టము నెరవేరునని తోపదు. భావిపరిణామ మెటులుండునో చూడవలయును.

జస్టిసు దాసుగారి రాజీనామా

పాట్నా హైకోర్టు న్యాయమూర్తియు, దేశబంధుదాసుగారిసోదరుడునగు జస్టిసు పి. ఆర్. దాసుగారు తమ పదవికి రాజీనామా నిచ్చియుండుటకు కారణము లింతవరకు తిన్నగ దెలియలేదు. వీరికిని ప్రధానన్యాయమూర్తికిని అభిప్రాయభేదము జనించుటచే, ఆత్మగౌరవ రక్షణనిమిత్తము వీరు రాజీనామా నిచ్చినటుల దెలియుచున్నది. దేశబంధుదాసుగారికి వీరు తగిన సోదరు డనిపించిరి. ఇకమీద వీరు న్యాయవాదవృత్తి నవలంబించెదరని తెలియుచున్నది. వీరు ప్రజాహిత జీవితమునందు ప్రవేశించి, తమ సోదరుని అడుగుజాడల నడిచి, దేశసేవ సలిపెదరని నమ్మెదము.

ఆఫ్ఘనురాజ్య నాదిర్‌షాగారి ధర్మపరిపాలనము

అఫ్ఘనురాజ్యములోని యుద్యోగుల లంచగొండితనమును రూపుమాపుటకు పూనుకొనిరి

పెషావరు, జనవరి 80 — జమ్మామసీదు లన్నింటియందు నాటోపు రంజానమాసాంతము వరకయందును ఖురాను పూర్తిగా పఠింపబడవలయునని నాదిరుషాగారు ఉత్తరువుచేసిరి. ఆయా ముల్లాలకు (ఖురాను పఠించినందులకై) బహుమానము లొసంగబడునని ఉత్తరువుచేసిరి.

అఫ్ఘనిస్థానములోని యుద్యోగులు విశేషముగా లంచములు పుచ్చుకొనుచున్నందున లంచగొండితనమును పూర్తిగా రూపుమాపుటకు నాదిర్‌షాగారు నిశ్చయించిరని యుద్ధమంత్రివర్గమువారు ప్రకటనచేసిరి. ఉద్యోగులు లెవరైనను లంచములు పుచ్చుకొనుచున్నట్లుగా తెలియవచ్చినయెడల వెంటనే వారి సంగతిని రిపోర్టుచేయుచు ఫిర్యాదీ ఉత్తరములను ప్రజలు దాఖలుచేయుటకై ఒకపెట్టె ఉంచబడెను. ఆ పెట్టెను సర్వసైన్యాధిపతులగు షా మహమ్మదుగారే తెరచెదరు. ఫిర్యాదులు దాఖలుచేసినవారి పేర్లు అంతరహస్యముగా నుంచబడును. వారు చేయు విషయములు శ్రద్ధగా దర్యాప్తు చేయబడును. నేరస్థులవారు కఠినముగా శిక్షింపబడుదురు. కాని, యీ రాయితీని దుర్వినియోగపరచకొని, అబద్ధపు ఫిర్యాదులను ప్రజలు దాఖలు చేయకుందురుగాకయని కోరుచు మంత్రివర్గమువారు ప్రకటన చేసిరి. (అ. ప్రె.)

గుడివాడలో ప్రజాప్రబోధము

గవర్నరుగారి రాకనుగూర్చి తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీవారు ఘంటసాలలో సభచేసెదరు

గుడివాడ, జనవరి 31 — కాంగ్రెసు వారి సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానమునుగూర్చియు సుభాషు బోసుగారును తదితరులను శిక్షింపబడుటనుగూర్చియు ప్రజలకు తెలియచెప్పుటకై గుడివాడలో నొక బహిరంగసభ జరుపబడెను. జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శులగు గొడాలి లింగయ్యగారు సభాధ్యక్షత వహించిరి. వార్ల వెంకటరామయ్యగారును, జి. వెంకటాచలముగారును చాల ఉద్రేకపూరితముగా మాట్లాడిరి. యువజనోద్యమమునుగూర్చియు సుభాషు చంద్రబోసుగారి త్యాగమునుగూర్చియు మాట్లాడిరి. విద్యార్థులనేకులు సభకు వచ్చిరి. విద్యార్థులే ఈ యోద్యమమునందు ప్రధానపాత్రవహింప వలయునని వ్యాసకులు హెచ్చరించిరి. "విప్లవము వర్ధిల్లుగాక" యనియు, "సామ్రాజ్యవాదము నశించుగాక" యనియు "లాంకషైరు వస్త్రబహిష్కారము సిద్ధించినగాని" యనియు పెద్ద అక్షరములతో ప్రకటన పత్రములు గోడల కంటింపబడెను. వందేమాతరధ్వనులతో సభముగిసెను.

తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు కమిటీవారు ఫిబ్రవరి 1 తేది ఘంటసాలలో సభ చేసెదరు. గవర్నరుగారి రాకను గూర్చియు ఎన్నికలయందు వోట్లనొసంగరాదను ప్రచారమును గూర్చియు జిల్లాలో కాంగ్రెసు ప్రచారము చేయుటను గూర్చియు, చందాలను వసూలు చేయుటను గూర్చియు కాంగ్రెసు మెంబర్లను వాలంటీరులను చేర్చుటను గూర్చియు చర్చించెదరు.

(గంటివార్త)

విదేశవార్తలు

మెన్నరు బ్రాక్వేగారి అమెరికా సంచారము

(మీము సర్వీసు)

భారత సమస్య

లండన్, జన 29:— భారతదేశ మిత్రుడును స్వతంత్ర కార్మికపక్ష కార్యదర్శియునగు ఫెన్నరు బ్రాక్వేగారు ఇపుడు అమెరికాలో సంచారము సల్పుచు ఉపన్యాసముల నిచ్చుచున్నారు. తన ఉపన్యాసములలో భారతసమస్యను గూడ ఎత్తుకొనుచున్నారని యునైటెడ్ స్టేట్సు వార్తలు తెలుపుచున్నవి. శాల్టిమూరులో ఇట్లు మాట్లాడిరి:— ప్రభుత్వమువారును భారతనాయకులును సమాన ప్రతిపత్తితో భారత సమస్యను చర్చించుటకు ఇంకను కార్మిక ప్రభుత్వమువారు జయప్రదముగ విధానమును కనుగొనగలరనియే ఆశించుచున్నాడను. తృప్తికరమగు విధానమును కార్మిక ప్రభుత్వమువారు కనుగొననిచో ఇండియాలో తప్పక దౌర్జన్యము చెలరేగును. తప్పక ఎందరి కో రక్తము చిందింప అవసరము చేయబడును. నిరుపమవల నంకి బాధులు చేయుట పడును. ఇండియా ఇంగ్లండులకు సంబంధము విచ్ఛిన్నము. దీనిని తలయెత్తుకొన్నంతమాత్రాన భయ కంపితమున వుండక పోదను.

ఇట్టి తగవు నిజముగ ఏర్పడుచో స్వాతంత్ర కార్మిక పక్షమువారు భారతీయుల స్వరాజ్యపాలన సంరంభమున భారతీయులకే ప్రాపుగనుండి వారి చర్యలను బలపరచెదరు.

భారతదేశ ప్రభుత్వ నిర్బంధ విధానము

(మీము సర్వీసు)

లండన్, జనవరి 29:— ఇండియాలో నిర్బంధవిధానమును ప్రయోగింపవలెనని ఇండియా ప్రభుత్వమువారు ఉత్తరువు చేసిరను వదంతుల వివారములని శ్రీ వెను వికేతరి చెప్పుచున్నారు.

సంపూర్ణ స్వాతంత్ర్యోద్యమము కాంగ్రెసు అణచివేయు దున్న మాట కూడ నిజమే.

సంపూర్ణ స్వాతంత్ర్యమును కాంగ్రెసు సభ్యత్వమును పోరించినంతమాత్రమున కేసులు గాదని ఇండియా ప్రభుత్వము వారి యభిప్రాయమట. ప్రత్యక్షముగ అక్రమ చర్యలకు పూనుకొన్న వారిపై రాజద్రోహమునకు చర్యలు తీసికొనవలెనని ఇట్టి మాటలు పుట్టినవనుచున్నారు. ఇది శ్రీ మైన్నింగరవాన ప్రకటన ము ఆతురముగ కొలిచేయుచున్నారు. రాజకీయనిర్బంధకు లను విడిచిపెట్టుటను ప్రభుత్వము లేవనెత్తుట కడ అర్తే.

ప్రస్తుతపరిస్థితులందు రాజకీయ నిర్బంధితులను మన్నించి విడుదలచేయను స్పష్టముగ ఇండియా ప్రభుత్వమువారు నిశ్చయించిరని తెలియుచున్న దనుచున్నారు.

పంత మార్కము

పెట్టి 1-కి పెల 0-2-0; 12-కి 1-4-0

ఈ పంతమార్కముతో పండ్లతోముటవలన చిగుళ్లగట్టి పడును. చిగుళ్లనుండి రక్తము కారుటమాను. నోటిదుర్గంధము లేకయుండును. పండ్లు ముత్యములవలె తెల్లగా నుండును.

అమ్మకొంజనునడిపో బొంబాయి—మదరాసు

నౌకాదళ స్వల్పసభ

త్రుతీయ సమావేశము

(రైటర్)

లండన్, జన 30 — సెంటుజేమ్సు మందిరమున నౌకాదళస్వల్పసభ మూడవ సమావేశము గూడెను. రాంశే మక్డొనాల్డుగారు అధ్యక్షులుగ నుండిరి. ఇదివరలో అందరకును పంపబడిన కార్యక్రమమును ఆలోచించుటకు సభ కూడెను. కార్యక్రమములో వరుసను సంబంధించిన సాధారణ విషయములను చర్చించుటకు కూడెను. ఫ్రాంసు, బ్రిటను, ఇటలీ యీ తమ మూలాలు తెలిపిరి.

ఫ్రెంచివారిట్లు చెప్పిరి:— ఎన్ని టన్నులుండవలెను? ఏరకమువారికి ఏర్పాటు చేయవలెనో బాలాయింపు ముఖ్యత ఉన్నవి.

గ్రేటుబ్రిటను అరకమువారికి నిర్ణయించవలెను. ఇటలీవారు ముందు నిర్ణయించవలెనో తెలుపలేదు. అన్నిదేశములలోను నౌకాదళ టన్నుల బలము సమానముగ ఉండవలెనని అడిగిరి.

మక్డొనాల్డుగారిట్లు పలికిరి:— సభా ప్రారంభము నుండియు రెండు సంగతులు జరుగుచున్నవి. ఇందు అయిదుగురు ప్రభుత్వములవారు పాల్గొనుచున్నారు. వివిధసంబంధములు విభిన్న అభిప్రాయములు ఏర్పడినవి. చాల విషయములలో గూడుకొన్నవి. నాటినుండి బహిరంగసభలో చర్చించుట చాలసులభము. ఉపాయములను పోగొట్టుటకు ప్రతినిధులు ఒకరితో నొకరు సంప్రతింప వలసియున్నది. ఒకరిపై కొకరు నమ్మకము కలిగి కూర్చుండుట కఠిన మగును. సభ ప్రారంభమునుండి ఇట్లు జరుగుచున్నది. ముఖ్యముగ దీనిపై ధరిత్రులు చాలున్నదనుచున్నారు. ప్రతినిధి వారల అనుమతిమై మనసోతో యుండుచున్నారు.

ఇటలీ ప్రతినిధి ఇట్లు చెప్పెను:—

ఫ్రెంచివారును బ్రిటిషువారును వేరు వేరు విధముగను కొత్తప్రతిపాదించుచున్నారు. ఇన్నియు ఒకే విధముగను తేలవని, వీటికలవన్నియు పద్ధతులను కూర్పవలెను. అసలు సిద్ధాంతమును నిర్ణయించవలెను. ఏమంటుగ నౌకాదళము అయిదుగురు ప్రభుత్వములవారు ఎన్ని టన్నుల బలముగల నౌకలను నిర్మించవచ్చునో నిర్ణయించవలెను. కాని ఈ లోపల ఆ పద్ధతులను, విధానములను ఆలోచించవలసియున్నది. ఈ చర్చలలో ఇటలీ ప్రతినిధులు పాల్గొనెదరు. పైన సూచించబడిన రెండు విషయములు నిర్ణయము అగువరకు దేనిని అవలంబించు నవసరము లేదు. ఫ్రెంచి బ్రిటిషువారు సూచించిన విషయములను ఒక ఉపసంఘమునకు పంపి ఆలోచించవలెనని స్టింసన్ గారు తెలిపిరి. ఇట్లుండగ సభావారి ఇప్పుడు సర్వాంగకాని కన యభిప్రాయము గాదనిరి. ఈ తీర్మానమును ఆమోదించిరి. సభ పూర్తి అయినది. సభాసందర్భమున మక్డొనాల్డుగారు తన యభిప్రాయములను స్ఫుటముగ వివరించిరి. సభలో ఏకాభిప్రాయము కలిగినదని ప్రపంచము వినవలెనని.

లండనులో ఆఫ్ఘనుమంత్రి

(రాయటరు)

లండను, జనవరి 30:— లండనులో క్రొత్త ఆఫ్ఘను మంత్రి మహమ్మదు హాశింఖానుగారిని సార్వభౌముని తరఫున యాత్రా ప్రభుత్వ కార్యదర్శి కలిసిరి.

స్పెయిను క్రొత్తమంత్రివర్గము

(రాయటరు)

లండను, జనవరి 30.— స్పెయినులో క్రొత్త మంత్రి వర్గ మేర్పడినది. జెనరలు బెరెంగేరు ప్రధానామాత్యుడు. యుద్ధ మంత్రి, విదేశాంగమంత్రి ఆతడే.

జాతిసమితి

శల్లమండలి విచారణ

(రాయటరు)

జనీవా, జనవరి 30— జాతిసమితి శల్లమండలివారు సభలో జరిగిన విచారణ ఇప్పుడున్న ఇండియా ప్రతినిధి క్యాంబెలు గారు ఇండియాలో మాదకద్రవ్యముల నుండి వచ్చు చున్న కొకెయిను ఉపానవనంది వచ్చుచున్నదని సందేహపడ చున్నారనిరి.

కొకెయిను ఉత్పత్తి నాలుగు సంవత్సరములలో ప్రక 2/8 వంతులు తగ్గించవలదిరివని జపానుప్రతినిధి తెలిపెను. ఇకముందు ఈ విషయమై కొన్ని నిబంధనలు ఏర్పడును. సూచనపడివలె భారతముగ తయారుచేయుటకు వీలుండదు.

1929 లో సని తేదినాటి వరకు ఇచ్చినంతకే 79 10 పౌనులమొత్తము ఖర్చుచేస్తేని నాని కార్యక్రమముపై దృష్టి కన్న తెలిపెను.

మహమ్మదునింగుగారు 29 వ తేదీని సాయంకాలము అయిదుగంటలకు ఇటలీలో మిన్న వాన్లజాకు తేలెను.

శిరింగు ప్రభ్వి సరిపోయినది.

నోటీసు

కడప డి॥ ము॥ కోర్టులో

1929 సంగరం వి. ఎ. నెం 678 రు.

1922 సంగరం ఈకోర్టు వి. పి. నెం 88 రు.

పిటీషనరు:— (1 టో క్రెడిటరు) ఘంటసాల నాగిశెట్టి సాకిన్ పులివెందల తాలూకా చాగలేరు,

రెస్పాండెంటు:— (2 డో పిటీషనరు) జగ్గాము నెయ్యా కుమారుడు బయ్యన్న పులివెందల తాలూకా చాగలేను మజరా గుండ్లపల్లె.

పైని పి. 28/22 లో కోర్టువారు యిచ్చిన డాయిరా లోపల రెస్పాండెంటు డిక్రీనిగాను అమలు చేయనందున రెస్పాండెంటును యిక్సాపార్ చెంటుగా ఆడేజాకీ కేట్ చేసిన ఆర్డరును అన్నల్ చేయను పిటీషనరు దాఖలు చేసిన పిటీషన్ 14-2-30 నేడికి వాయిదా వేయబడియున్నదని యిందువల్ల తెలియచేయడ మైనది.

సి. నరసింహాచార్యులు,
వాది అడ్వొకేట్.

ప్రకటన

సత్తెనపల్లి తాలూకా అమరావతి కాపురస్థుడు చింతలపాటి గోపాలకృష్ణయ్య గారికిన్ని సత్తెనపల్లి తాలూకా పొందుగల అగ్రహారం కాపురస్థుడు జా. పూడిపానయ్య 5-6-20 వ రు. 60-11-0 లకు నెల్లు 1 కి 199 కి రు 1-0-0 వ వడ్డితో వ్రాయించి యిచ్చిన నోటు తాలూకు చెల్లులు పోను బాకీ రు. 83-8-6 లకు గుంటూరు డి ము॥ కోర్టులో యస్. సి. 469/9 కింద వేసిన దావా 28-8-30 నేటి వాయిదా గనుక ఆకేరణ యున్న వారు వాయిదా లోగాను కోర్టువారితో తెలియచేయుడు యనుమాట.

గుంటూరు 28-1-30 } ఆర్. ఎస్. సోమయాజులు, వాదివకీలు.


నూతన శ్రేష్ఠమైన

వి. ప్పెట్

తక్కువ ఖర్చుగు కారులలో యీనాడిది యాదరణమైనది


ఈ నూతన శ్రేష్ఠమైన విప్పెట్ కొత్తమాదిరి కారులో నాయక మన్నిక, దృష్టి ప్రసరించినంతనే అందముగ కనుబడి, క్రమముగ లోపలి మార్చిన వివరములు, పనితనము మొదలు మెచ్చుకోగియున్నది.

పొడవైన బాడీ గలిగి, గొప్ప రేడియేటర్, హుడ్, కొద్ది యందమైన గీతలు, గొప్ప, యనుకూల్యమైన రంగులు, పనితనము, సంరక్షణకై పెద్ద యినుపకమ్ములుగల ఈనూతన శ్రేష్ఠమైన విప్పెట్ ఫోర్సు, సిలిండర్సు నవీనపద్ధతులకు మించియున్నది.



6 సిలిండరుల టూరింగు కారు

ఇంతియేగాక హెచ్చైనపనితనముగల ఒక మక్ఫ్ గార్నిష్ మౌల్డింగ్, పానెలింగ్, క్రోమియం వేయబడిన రేడియేటరు షెల్లు, మూతలుగల పైలాంతర్లు, యందమైన, వెండి నీరు పోయబడిన సామాను లమర్చబడి, పెద్ద హబ్ టోపీలు, ఒకపైన ఎక్కుట కుపయోగపడు పల్లలు, యందముగ ట్రిమ్ చేయబడిన దంతపు రంగు పానెల్, మరి యితర గొప్ప విశేషములు.



4 సిలిండరుల డీలక్సు సెడాన్

అమ్మకంవార్లు —

మెసర్సు సామరాజ్యలు అండ్ కో., మైన్ రోడ్డు, కాకినాడ. తూ. గోదావరిజిల్లా.
ది అమెరికన్ ట్రక్ అండు ఆటోమొబైల్ కంపెనీ, బెజవాడ. కృష్ణా అండ్ ప. గోదావరిజిల్లా.
ది మద్రాసు హైర్ అండ్ మోటారు ట్రేడింగ్ కంపెనీ, గుంటూరు, గుంటూరుజిల్లా.
యెంకూరు రెడ్డెయ్య శెట్టి, నంద్యాల, కర్నూలుజిల్లా.
అక్కిరాజు నేట్ అండ్ సన్సు, కడప, కడపజిల్లా.
అక్కిరాజు నేట్ అండ్ సన్సు 144, పొట్టి పల్లి, బళ్లారిజిల్లా.
ఖాన్ హనుమంతప్ప అండ్ కో. 20, దక్షిణ పరేడ్, బెంగుళూరు, మైసూరురాజ్యము.

పి యస్ యన్. నాయుడు, తిరుపతి, చిత్తూరుజిల్లా.
టి పిన్ సెంట్ అండ్ కో., కంజీవరం, చెంగల్పట్టుజిల్లా.
శ్రీ కన్నబిరాన్ మోటారుసర్వీసు, వేలూరు, ఉత్తర ఆర్కాడు.
సేలం ఆటోమొబైల్స్, సేలం, సేలంజిల్లా.
ది మోటారు హౌస్, పడమర రథవీధి, తిరునల్వేలి, తిరునల్వేలిజిల్లా.
యస్ సుందరస్వామి అయ్యర్ గారు, 10, తెప్పకులం వీధి, మధుర, మధుర, రామనాథపురం, పుదుక్కోట జిల్లాలు.
టి యస్ రామానుజ అయ్యంగార్, కుంభకోణం, తంజావూరు జిల్లా
ది నెల్లూరు ఆటోమొబైల్సు, నెల్లూరు.

పంపకదార్లు:—

సింప్సన్ అండు కో., లిమిటెడ్.,

మద్రాసు,   ఉదకమండలం,   తిరుచినాపల్లి.

చెన్నపురి శాసనసభ

వ్యభిచారగృహముల నిషేధచట్టముపై చర్చ

కృష్ణాగోదావరిజిల్లాల [illegible] నివేదిక

చెన్నపురి జన. 31.— చెన్నపురి శాసనసభా [illegible] యందు 11 గం॥ లకు సభాకార్యక్రమము ఆరంభమైనప్పుడు అధికారేతర సభ్యుల ప్రతిపాదనలపై చర్చ జరిగెను.

ప్రశ్నోత్తరములు ముగియగనే కృష్ణాగోదావరిజిల్లాల [illegible] గురించి విచారించుటకు నియమింపబడిన, శాసనసభ్యుల సంఘూహ్యశ్రుతులకు [illegible] ప్రభుత్వమువారి [illegible] జనవరి 31 వ తరవు [illegible] జరిగిన [illegible] ప్రతిపాదించిరి. [illegible]

[illegible]

గుర్రపుపందెములపై చట్టము

[illegible]

గిండీ గుర్రపుపందెముల నిషేధింపరాదు

[illegible]

వ్యభిచారగృహ నిషేధచట్టము

[illegible]

వ్యభిచార నిర్వచనము

[illegible]

[illegible]

శిక్షలు

[illegible]

మైనరుల తప్పించుట

[illegible]

“దాస్యనిబద్ధమగు భారతభూమి” స్వాతంత్ర్యమే కోరుచున్నది

—(రా:)—

భారతదేశములోని స్వాతంత్ర్యోత్సవము నిషేధింప వీలులేదు. కాని, భారతదేశ దాస్యమునుగూర్చి సండర్లాండుగారు వ్రాసిన గ్రంథము నిషేధింపబడినది

కరాచీ, జనవరి 29:— [illegible]

స్వాతంత్ర్యసంకల్పము కార్మికులకు కాంగ్రెసుకు ఒక్కటే

బొంబాయిలో జరిగిన అల్లరులకు గిర్నికంగార్ యూనియనువారి సమాధానము

బొంబాయి, జనవరి 29:—గిర్నికంగార్ యూనియను సభ్యులకు [illegible] ఆదివారమునాడు బొంబాయిలో జరిగిన స్వాతంత్ర్యోత్సవమునాడు జరిగిన అల్లరికి బాధ్యులు [illegible]

[illegible]

(శ్రీ ప్రె.)

అల్పసంఖ్యాకసంఘ ప్రతినిధి సమావేశము

తమ రాజకీయహక్కులను కాపాడుకొనుటకు సభ

ఢిల్లీ, జనవరి 30:— [illegible]

(శ్రీ ప్రె.)

4 వ దక్షిణ ఇండియా అమెచూర్ టెన్నిసు చాంపియనుషిప్ పందెములు—గుంటూరు

[illegible]

(సం) యస్. నారాయణమూర్తి,
[illegible]
[illegible]



పాడిసను హాస్టలు వార్షికోత్సవము:— లేబరు కమిషనరుగారిచేసున స్థాపింపబడిన నిమ్న జాతి విద్యార్థుల వసతిగృహ వార్షికోత్సవమునకు ఏ. వై. జి. కాంబెలుగారు, అధ్యక్షత వహించిరి. కాంబెలుగారు, కమిషనరుగారు, ఆర్. శ్రీనివాసనుగారు, సేవపిళ్లైగారు మున్నగువారు కలరు. (ప్రె. ఫో. బీ.)




స్వామి వివేకానంద వర్ధంత్యుత్సవము:— మైలాపూరు శ్రీరామకృష్ణ మఠమునందు స్వాములవారి 68 వ వర్ధంత్యుత్సవము న్యా[illegible] ఏ. కుమారస్వామిశాస్త్రిగారి అధ్యక్షతన జరిగెను. (ప్రె. ఫో. బీ.)






లాహోరు కాంగ్రెసునందు "అమృతాంజన" ప్రదర్శనములు


మదరాసు ఒలింపిక్ పందెములు



ఆర్. ఎస్. ఫిలిప్సుగారు:— క్రైస్తవయువజన సంఘసభ్యులు 120 గజముల హర్డిలుపందెమునందు గెలిచిరి. (ప్రె. ఫో. బీ.)



మదరాసు గవర్నరుగారి అధ్యక్షతను 27 వ తేదిని జరిగెను. గణపతి [illegible] (ప్రె. ఫో. బీ.)



నయ్యూరు అబ్దుల్ హమీదుగారు, 16 రతల గుండును 34 అడుగుల దూరము విసరి షాట్ పుట్ పందెము గెలిచిరి.

జాబులు

శ్రీయుత బులుసు సాంబమూర్తిగారి విడుదల

శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు, రాబోవు ఫిబ్రవరి 7 వ తేదీన, బళ్లారి, సెంట్రలు జైలునుండి, విడుదల కాబడుదురని, అనేకులు, పొరబాటున తలచుచున్నారు. ఇటుల, ఈ తలంపు "స్వరాజ్య" పత్రికలో, దినదినమునకును, వారు, అరెస్టు కాబడిన తేదీనుండి అనగా 7-2-29 తేదీనుండి నిర్బంధింపబడిన దినముల సంఖ్య ప్రచురింపబడుచుండుట వలన, కలిగియుండవచ్చును.

అయితే డిస్ట్రిక్టు మాజిస్ట్రేటుగారి ఆఖరి ఉత్తరువు తేది, 8-3-1929 ఈ తేదీనుండి ఒక సంవత్సరము కాలము 7-3-1930 తేదీన ముగియును. గనుక సాంబమూర్తిగారు విడుదల కాబడు తేది 7-3-30.

(స్వకీయవిలేఖరి)

బళ్లారి.

వసుంధరి కావ్యావళి - తెనాలి

మా కావ్యావళి ఇదివరలో రెండుగ్రంథాలు మా చందాదారులకు యిచ్చినాము. మొదటిది వైవస్వినభార్య, రెండవది ప్రవాసము, మూడవ రెండవగ్రంథము వెలువడి అరుమాసము లైనా కావచ్చుచున్నది. మూడవగ్రంథము యింతవరకును పంపియుండనందుకు మా చందాదారులు యిచ్చు మన్నింతురుగాక యని ప్రార్థించుచున్నాము.

మూడవగ్రంథము ముద్రణము పవిత్రము తయారైనది. వారము దినములలోగా మా చందాదారులకు అందచేయుచున్నాము. నాల్గవగ్రంథము కూడి అచ్చులో ఉన్నది. మార్చి నెలలో సంవత్సరాదికి అందచేయగలము.

కొమ్మూరి వెంకటరామయ్య,

సంపాదకుడు.

భీమునిపట్నం తాలూకా మద్యపాననిషేధ ప్రచారము

విశాఖపట్నంజిల్లా మద్యపాననిషేధ సమితివారు దయతో నీ తాలూకాకు నొక వేతనప్రచారకుని గౌరవప్రచారకుని నియమించిరి. ఈ తాలూకాలో సుమారు 200 లు గ్రామములు గలవు. తాలూకాలోని చిప్పాడ, చిల్లపేట, గడివాడ మొదలగు గ్రామములలోని రెడ్డి కులస్థులు వారి మహాజన సభా తీర్మానం ననుసరించి మద్యపానము సంపూర్ణముగ బహిష్కరించి తక్కిన సంఘములవారికి మార్గదర్శులయిరి. చిల్లపేట రెడ్డు ప్రచారములో నెక్కువ సాయము చేసిరి. మరియు భీమునిపట్నం ఎగువపేట ఓ బబ్లికులకును 9-1-30 వ తేదిని మద్యపాననిషేధము గురించియు సంఘాభివృద్ధిని గురించియు తీర్మానములు గావించియున్నారు. ఈ పురమందలి శాకలీనాండ్రు మరియు శ్రీ పురుషులారి చిన్నపెళ్లయ్య పంతులుగారి సమక్షమున కట్టుబాట్లు చేసి త్రాగినవారికి 5 రూ. లు జరిమానా విధించుటకు నిశ్చయించుకొనిరి. ఇంతియెగాక 26-1-30 తేదిని నిడిపల్లిపల్లెల సమీపమందలి వంతముల ప్రచారకుని బోధనలవలించి శ్రీయుత డి. వై. సదాశివరావుగారి సలహానను సరించి తమలో తాము కట్టుబాట్లు చేసికొనియున్నారు. అగరపువల్స పద్మశాలీలు తమ సంఘనిబంధనలు గావించుకొనుటకు ఉద్యుక్తులయియున్నారు. ఈప్రచారమునకు ఉద్యమార్థిరాములను నరు శ్రీ పురుషులారి చిన్నపెళ్లయ్య పంతులుగారు ప్రచారకులకు శ్రద్ధతో సహాయము చేసి ప్రోత్సాహించుచున్నారు. ఈ ప్రచారముకు సి. గి. యు. స్కూలు మేనేజరు గారును ఉపాధ్యాయులును తగిన సాయము చేయుదు మని చెప్పిరి. ఇంకను మిక్కిలి ప్రచారము జరుగనై యున్నది.

రొంపిచర్ల రంగాచార్యులు.

ఆంధ్రవిశ్వవిద్యాలయము

సంస్కృతాంధ్రపరీక్షలు

ది 17-1-30 వ తేదీ ఆంధ్రపత్రికయందు శంకరనాథ రాజేశ్వరరావుగారును ది 22-1-30 తేదీ పత్రికయందు ఇచ్ఛాపురపు వైద్యనాథశాస్త్రిగారును సంస్కృత పరీక్షలు చదువుకొనుటకు నియమింపబడిన మరొకనిర్ణయ నిబంధనలన కలుగు ప్రయివేటు విద్యార్థుల దుస్థితిని గమనించి చక్కగ తెలిపియున్నందులకు మిగుల సంతసము.

ప్రయివేటు విద్యార్థులు 25 సంవత్సరములకులోపు వయస్సున పరీక్షలకు రావీలు లేదను నిబంధనవలన చాలమందికి చదువుకొనుటకు వీలు లేకున్నది. వారందరు పాఠశాలలకు పోవలసియున్నది. పాఠశాలలైనను ఆంధ్రదేశమున కంతకును నాలుగుకంటె నెక్కువ కాన్పించవు. విద్యార్థులందఱును దూరముగానున్న యా పాఠశాలలకు పోవలసియున్నది. ఇరువది సంవత్సరములు వచ్చువఱకు సారముగా చదువుచున్న యీకాలమున నొంటరిగా నక్కడకు పోయి చదువుకొనుటకు వీలులేకున్నది. తనతోడుబాటు వారిదగ్గర చేయువారు సంసారములను కూడా తీసికొని పోవలసి వచ్చుచున్నది. ఇంత వ్యయప్రయాసలకోర్చి పాఠశాలలకు పోయి చదువుకొని పరీక్షలు ప్యాసయినను వానికి 30 రూపాయిలకంటె నెక్కువ గ్రేడు జీతము లేదు. క్రమముగా ది. లే. విద్యార్థికిని విద్వాన్ విద్యార్థికిని సమముగా జేయున్నది. జీతము మాత్ర హెచ్చవలసినంత నెక్కువ విద్వాన్ ప్యాసయిన వానికి లేదు. అందుచే చిన్న చాలమంది తమ విద్యావ్యాసంగములను కట్టిపెట్టుచున్నారు.

మఱియొక చిత్రము. ఏ. విద్వాన్ విద్యావనకు కొలదిగానైనను పాఠశాలలు కలవు. బి. విద్యావనకు ఎచ్చటను పాఠశాలలు కానరావు. వీరికిని 25 సంవత్సరములవలోపువారు ప్రయివేటుగా విద్వాన్ పరీక్షకు రాకూడదను నిబంధనయున్నది. అందుచే 25 సంవత్సరములలోపువారు ఎంట్రన్సుపరీక్ష ప్యాసయ్యును తరువాత పరీక్షలు చదువుకొనుటకు వీలులేకున్నది. వీరికి పాఠశాలలులేవు. ప్రయివేటుగానూ వీలులేదు. వీరిగతియేమి? ఈవిషయమును గురించి ఆంధ్రవిశ్వవిద్యాలయమువారికి తెలుపుకొనగా ఇరువదియైదు సంవత్సరములు వచ్చువరకు నిరీక్షించవలసినదని సమాధానము దయచేయుచున్నారు. ఇది మిక్కిలి అన్యాయముగా నున్నది. 25 సంవత్సరములు వచ్చువఱకు విద్యార్థికి నలుగురు పిల్లల తండ్రియగుచున్నాడు. ఆకాలములో వాడు చదువుకొని పరీక్షప్యాసగుట కెట్టియవకాశమును లేదు. ఇందుచే చాలమంది ప్రవేశ పరీక్షలు చక్కగా ప్యాసయియుండియు ముందుపరీక్షలకు వెంబడించి చదువుకొనుట కవకాశము లేకున్నది. విద్య చిన్నతనమునందే అభ్యసింపదగినది, అప్పుడేయది చక్కగ నలవడును. అట్టివయస్సునందలి సంవత్సరములు దాటిన తరువాత చదువుకొని పరీక్షలకు రండని యూనివర్సిటీవారు సెలవిచ్చుట సమంజసముగా లేదు.

కాన యీ విషయమునందు అభిమానముగల పండితులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సభల జరిపియు, తమ అభిప్రాయముల వార్తాపత్రికల మూలమున ప్రకటించియు యూనివర్సిటీతో ఉత్తరప్రత్యుత్తరముల జరిపియు నీయన్యాయ నిర్బంధనను తొలగింపజేసి మార్పుకోరు వారి ఫలముల నాప్తి లోనికి తీసికొనిరావలెనని కోరుచున్నాము.

ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు నీనిబంధనను తప్పించి విద్యార్థి లోకమునకు సంతసము కలిగింతురని ప్రార్థించుచున్నాము.

వేదుల సూర్యనారాయణశర్మ.

మదరాసు మార్కెట్ రిపోర్టు

(31-1-30)

శ్రీమదప్పర్ల దినుసులు

బియ్యము గోనెలు క్వీన్ ధరలు — రు.అ.పై

గోనెసంచులు:—"ముంగిసమార్కు" 22 × 22 (బి) రు. 7-15-0 సాధారణరకము రు 7-5-0 "సింహము" 22 × 22 (బి) రు 9-11-0 సాధారణరకము రు 7-1-0 "ఇంజను" 22 + 22 (బి) రు 7-11-0 "సింహము పాము" 22 + 22 (బి) రు 7-10-0 సాధారణరకము రు 7-0-0 "ఆకుపచ్చ" 22 + 22 (బి) రు 7-11-0

చిలుప:—"ముంగిస" 22 + 22 (బి) రు 9-0-0 సామాన్యరకము రు 7-15-0 "సింహము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-10-0 "సింహము, పాము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-9-0 "ఆనెలాడ" 22 + 22 (బి) రు 8-6-0 సామాన్యరకము రు 7-8-0 "ఏనుగు" 22 + 22 (బి) రు 8-5-0 సామాన్యరకము రు 7-7-0.

కలపమల్లు:—1708 (సెట్) రు 11-9-0 1508 రు 11-8-0 1508 రు 10-10-0 నెం 4 రు 8-7-0 నెం 5 రు 7-8-0 18078 రు 7-9-0 [illegible] 78 రు 7-10-0 గ్లాస్గో "9000" రు. 12-0-0.

నూలు

40 నెంబరు (నీమ 5 పౌ కట్టలు)—[illegible] రు 5-6-0 [illegible] (గోల్డ్) [illegible] (ఎనిటికెల్) రు 6-0-0 [illegible] రు 6-1-0 [illegible] రు 6-5-0 [illegible] రు 6-1-0 [illegible] (ఎర్ర) రు 7-6-0 [illegible] రు 6-4-0.

40 [illegible] (పదిపౌనులకట్ట) [illegible] [illegible] రు 10-8-6. [illegible] రు

60 నీమ (5 పౌనులకట్టలు)— [illegible] రు

[illegible] (ఎర్ర) "[illegible]" [illegible] రు

[illegible] రు 8-8-0 [illegible] రు 7-10-0

[illegible]	రు 8-0-0
[illegible]	రు 7-12-0
[illegible]	రు 8-0-0
[illegible] "[illegible]"	రు 9-12-0
[illegible]	రు 9-12-0

2/64's Rs. 8-2-6. 2/84's Rs. 12-12-0

పత్తి [illegible]—(టిట్ [illegible])	రు 244-0-0
డిటో ([illegible])	రు 238-0-0
[illegible]	రు 326-0-0
డిటో	రు 328-0-0

[illegible]:—

[illegible] ("[illegible]") రు 11-2-0

[illegible] "[illegible]" రు [illegible] "[illegible]" రు 9-8-0

[illegible] ధర:—

[illegible] "[illegible]" రు 28-13-0, [illegible] 28-8-0. [illegible] రు 28-8-0 [illegible] రు 23-8-0

[illegible] నూనె

[illegible] రు 95

ఆముదము

([illegible]) రు 101.

పదును చేసిన తోలు రకి 1-కి ధరలు

ఆవుతోలు (8 టు 9) "[illegible]"	రు 0-14-0 టు 0-14-6
,, ([illegible]) ,,	రు 1-0-9 టు 1-1-4
,, (7-9) [illegible]	రు 0-14-7 టు 1-0-0
,, ([illegible])	రు 1-1-8 టు 1-1-6
,, 6½ టు 8½ [illegible]	రు 0-14-6 టు 1-0-8
,, (6 టు 7½) [illegible]	రు 0-15-8 టు 1-0-6
,, (7 టు 7½) [illegible]	రు 0-15-1 టు 0-15-4
గేదతోలు	రు 0-9-8 టు 0-9-6
గొఱ్ఱదూడతోలు	రు 1-0-9 టు 1-1-8
ఆవుదూడతోలు	రు 1-9-6 టు 1-12-6

వెండి బంగారముల ధరలు

సవరను 1 కి (టోకుధర)	రు 18-5-9
బంగారము (ఇంగ్లీషుబార్) తులం 1 కి	రు 21-10-0
,, (దేశం బార్) ,,	రు 21-8-6
వెండి బార్ 100 తులములు	రు 49-6-0

ఆంధ్రదేశ తారకసభలు

రాజమండ్రి

శ్రీ బిడ్డు కృష్ణమూర్తిగారి యుపదేశములు

ఈ నెల 18, 19 తేదీలలో రాజమండ్రిలో వీరేశలింగం హైస్కూలులో ఆంధ్రదేశ తారకసభలు జరిగినవి. షుమారు 450 మంది ప్రతినిధులు ఆంధ్రదేశము నలుమూలలనుండి చేరియుండిరి. ఇంతేగాక పశ్చిమగోదావరి జిల్లానుండి ముఖ్యముగా అనేకమంది కాపులు కమ్మవారు వారి భార్యాబిడ్డలతో సహా శ్రీ కృష్ణమూర్తి గారిని దర్శించుటకు వచ్చిరి. సభలకు 2000 మంది జనులవరకు వచ్చిరి. సభలంతయు జయప్రదముగా జరిగిన వనుటకు వేరుశ్రీమాను సందేహము లేదు.

శ్రీ కృష్ణమూర్తి గారును, శ్రీయుతులు ఎస్. ఎస్ రామారావుగారు, యదునందన ప్రసాద్ గారు, ఎల్ రామస్వామిగారు, శ్రీమతి పద్మాబాయి పందీశరావుగారును 18 వ తేదీ ఉదయము మెయిలులో మదరాసునుండి వచ్చి, గోదావరి స్టేషనులో శ్రీయుత రావుసాహెబు అనసరాల రామారావు పంతులుగారు మ. రా. శ్రీ గొల్లకోట గంగాధర సోమయాజులుగారు ప్రభృతులచే సన్మానింపబడి, జిల్లాజడ్జీ శ్రీ రావుసాహెబు సి. వి. కృష్ణస్వామయ్యరుగారి భవనమున వారి యాతిథ్యమున నుండిరి. ఉదయము కార్యక్రమము సంగీతముతో ప్రారంభింపబడెను. శ్రీయుత రావుసాహేబు రామారావు పంతులుగారు స్వాగతపత్రము చదివి, ముక్కలు పట్టుపై ముద్రించిన స్వాగతపత్రమును శ్రీ కృష్ణాజీగారికి నివేదించిరి. అందు ముఖ్యాంశమేమన అవతారపురుషులగు శ్రీ కృష్ణాజీగారు ఆంధ్రదేశమున జనవమొందుట ఆంధ్రుల మహాభాగ్యమనియు, వారి గంభీరోపదేశములు ప్రపంచములో ప్రస్తుతాభిప్రాయములఁ కెదిరించుచున్న వనియు నుడివిరి. ప్రారంభోపన్యాసమొన శ్రీ కృష్ణాజీగారు పూర్ణజ్ఞానము సంపాదింపవలెనన్న ప్రతివ్యక్తియు దినచర్యలో ప్రతిచిన్న విషయమునను చేయుప్రయత్నములు ఒకదానితోనొకటి సంబంధించి సమన్వయము కావలెననియు, హిందూదేశమున శిక్కలు పెద్దలు పూర్వసాంప్రదాయములకు లోనయి స్వాతంత్రముగా మాహింపలేకుండుట శోచనీయమనియు తెలిపిరి.

మధ్యాహ్నము 3-30 గంటలకు ప్రతినిధులెల్లరు ఉపాహారముల వేళ ఇష్టాగోష్టినుండిరి. సాయంకాలము 5-30 గంటలకు పురమందిరమున బహిరంగసభ జరిగెను. 2000లకుమించి జనులు నిండియుండిరి. జీవితోద్దేశమునుగూర్చి యుపన్యసించిరి. అనేక వ్యక్తులుకూడగా జాతిఏర్పడినది గాన ఒక్కొక్కవ్యక్తి ధర్మము చాలముఖ్యమనియు, ఒకవ్యక్తి తనవనవ్యక్తుల పరిష్కరించుకొనుచే లోకసమస్యలు వాటంతటవి వీడునవియు చెప్పిరి. ఒకవ్యక్తి ప్రతిదినమున తనకు తటస్థించు ప్రతివిషయముయొక్క ప్రాముఖ్యతను తెలిసికొని దానివలన జ్ఞానమునుపొందుచువచ్చినచో ప్రపంచమంతయు మారిపోగలదని చెప్పిరి. లోకసమస్యలు వ్యక్తిసమస్యలనుపరించియే యుండునుగాన వానిని జాతి సంఘములద్వారా చూచుటకు వీలు లేదని నుడివిరి. ప్రస్తుతము నూతనముగా [illegible] దేశములలో గరపబడుచున్న విద్యకేవలము యంత్రముల స్తువులను తయారుచేయునట్లుగ విద్యార్థులను తయారుచేయుచున్నదనియు, వారికి గుమాస్తా వివేకమున్న శిక్షణ [illegible] జేయుటలేదనియు నుడివిరి. సామాన్య వ్యవహారబద్ధుడయి యంత్రములలో అడ్డుపుల్లవలె నున్నాడనియు తెలిపిరి. రాత్రి పురమందిరమున ఓమెన్, ఓన యు తారక బిరస్కృతాంతముల సినిమాద్వారా ప్రదర్శించి శ్రీయుత యదునందన ప్రసాదుగారు ప్రతినిధుల నానందింపజేసిరి.

మరునాడుదయమున శ్రీ కృష్ణాజీగారు హైస్కూలు మైదానములో ఉపన్యసించిరి. ప్రతి వ్యక్తియు తాను విస్పష్టముగా ఆలోచనచేయుట ముఖ్యమనియు, ఇతరుల అభిప్రాయములతో పూర్వాభిప్రాయముల సమన్వయము చేయబూనుట కూడదనియు, పూర్వసాంప్రదాయములను త్రోసి ప్రతివ్యక్తియు నూతనమార్గమున యోచన చేయవలసినదనియు ప్రేరేపించిరి. ప్రేమ పూర్ణముగా అభ్యసింపవలెననియు, భార్యాబిడ్డలను ప్రేమతో నాదుట నేర్చుకొనవలెననియు, బిడ్డలను స్వాగతగా చూచుట పరమ ధర్మమనియు, మెండలు సమయముల బోధించిరి. ఈ పేషాభావముతో నుండుట పాపమని నొక్కి వక్కాణించిరి.

సాయంకాలము 3-30 గంటలకు శ్రీ కృష్ణాజీగారు అనేక ప్రశ్నలకు ఉత్తరము లొసంగిరి. ప్రశ్నోత్తరములు బహువిస్పష్టముగా నున్నవని అనేకులు సంతసించిరి. అనంతరము శ్రీ కృష్ణాజీగారును వారితో వచ్చినవారును సాయంకాలపు మెయిలులో చెన్నపురి కేగిరి. అనేకులు గోదావరి స్టేషనులో చేరి వారిని వీడ్కొల్పిరి.

ఈ యుపన్యాసములన్నిటిని మ-రా. రా. శ్రీ రావుసాహెబు కొల్లూరి భోగప్పయ్య శాస్త్రిగారు తెనిగించి చెప్పిరి. శ్రీ కృష్ణాజీగారినిగూర్చి రచింపబడిన చిన్న గ్రంథములు చితముగా పంచిపెట్టిరి. ఇవిగాక, కొన్ని కరపత్రములు, చిన్న పుస్తకములుగూడ ఆంధ్ర దివ్యజ్ఞాన సమ్మేళనమువారు ఉచితముగా పంచిపెట్టిరి. శ్రీ కృష్ణాజీగారి గ్రంథములు విదేశీయ గ్రంథములు విశేషముగా విక్రయింపబడెను. విశాఖపట్టణము విశేషముగా శ్రమపడి సభలను జయప్రదముగా నడపిరి.

(ఒకవిలేఖకుడు)

పశ్చిమ కృష్ణామండల జాతీయోపసంఘముయొక్క సాధారణ సమావేశము

దుర్గా విలాసము—బెజవాడ:—ది 29-1-30 సాయంత్రము 8 ఘంటలకు హాజరైన సభ్యులు 17 గురు.

1 వ తీర్మానము:— ఈ సంఘమునకు శాకమూరు లక్ష్మయ్య చౌదరీగారిని అధ్యక్షులుగా నెన్నుకొనడమైనది.

2 వ తీర్మానము:— ఈ సంఘమునకు కార్యదర్శులుగా (1) కాట్రగడ్డ మధుసూదన రావుగారు (2) వల్లభనేని వెంకట్రావు చౌదరిగారు (3) మహం బాలబ్రహ్మయ్య గుప్తగారు, ఎన్నుకొనబడిరి

3-వ అఖిలభారత దేవాంగ మహాజనసభ

వస్తుప్రదర్శనము

ఏప్రిల్ నెలలో పెద్దాపురమునందు జరుగబోవు అఖిల భారత దేవాంగమహాజనసభకు అనుబంధముగా వస్తుప్రదర్శనముగూడ జరుపుటకు ఏర్పాటు చేయబడినది. మన భారతదేశమందు నేతవృత్తికలదేవాంగులు మున్నగు సోదరులేకాక చేతిపనులయందు నేర్పరులగు ప్రతికులమువారును తమతమ నాగరికమును వెల్లడించుటకై ప్రదర్శనయోగ్యములగు తమచిత్రవస్తువులను దీనికొనిపి సభకు విచ్చేసి ప్రేక్షకుల కానందముతు గల్పించి భారతీయశిల్పప్రాశస్త్యము లోకవిదితం అగునట్లు చేయవలయునని కోరుచున్నాము. వస్తుప్రదర్శనార్థమై విచ్చేయువారు ముందుగ మాకు తెలియజేసినచో నిచ్చట వారికి దగువసతుల నేర్పాటు చేయుచున్నాము.

డాక్టరు వజ్ఝ సూర్యనారాయణరావు,
కార్యదర్శి.

శ్రీ నారసింహకళాశాల—చిట్టిగూడూరు

ఈ కళాశాలా విద్యార్థు లందరును ఖద్దరు కత్తివ్యమునుగూర్చి ముచ్చటించుకొనుటకై 26 వ తేదీని గం 5 లకు సర్వకాలాశ్రమముల నుపాధ్యాయాధ్యక్షతను సమావేశమైరి. శ్రీయుత తిపిర్నేని సుబ్రహ్మణ్యంగారు శ్రావ్యముగ జాతీయగీతముల బాడిన పిమ్మట బ్రహ్మశ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రిగారు, విద్యార్థులలో దగు నుత్సాహము లేకపోవుటచే నే దాచరింపవలసిన కార్యక్రమము గాకపోయినను ఖద్దరునుగూర్చి విపులముగ నుపన్యసించిరి తుమ్మల రామమూర్తిగారు మరికొందరును మాట్లాడిన పిమ్మట కాంగ్రెసు ప్రకటన నేకగ్రీవముగ నంగీకరించిరి. తరువాత విద్యార్థులందరిచే ఖద్దరుధారణదీక్ష కైమువంగు వాగ్దానమిప్పించి సంతోషముల నేయించిరి కొత్త ఖద్దరు కొందరిని ధరింపజేసిరి. భోజనమైన పిమ్మట గం 8 లకు నాటల సమావేశమైరి. వ్యాకరణాచార్యులగు శ్రీమాన్ కత్తి రామానుజాచార్యులుగారు మృదుమధురముగ నుపన్యసించిరి. దేశమున ఖద్దరు అంతకంత యెంతవరకున్నదో, పాశ్చాత్య సంపర్కమువలన దేశీయపరిశ్రమలు క్షీణించుటచే నెంత దరిద్రులమై కటకటపడుచున్నామో, దీనికై గాంధి ప్రభృతిమహనీయు లెంత శ్రమ నొందుచున్నదియు, అట్టివారికి యథాశక్తి ఖద్దరుదైన సెట్టు తోడ్పడవలెననియు మున్నగువానినిగూర్చి విపులముగ యుక్తియుక్తముగ నుపన్యసించిరి. దానిపై విద్యార్థులం వివిధ్రాంతులైరి. వారి వాక్చంద్రికలచే హృదయములు చంద్రకాంతప్రతిమలవలె ప్రవింపజొచ్చెను. అదివరకు తటస్థులై నవారందరు హృదయముగ వచ్చి యావేశముతో సంతకములనొసగిరి. తమలో దాము శపథములొనర్చుకొనిరి. సంతకమొనర్చి దీకబూనినవారు మొత్తము 68 గురు. రాత్రి గం. 10½ లకు సంతోషముతో సభ ముగిసెను.

(విద్యార్థి.)

[illegible]

రాజమండ్రి

(స్వకీయవిలేఖరి)

ఆంధ్రపేపరుమిల్లులో గాంధీకాశిక్షు [illegible] రమ న్నది. రాజమహేంద్రవర నగర కాంగ్రెసుసంఘమువారు 26 జనవరిసభ నోటీసును ఆంధ్రపేపరు మిల్లుకాకితముపై అచ్చువేయించిరి. నగర కాంగ్రెసుసంఘమువారికి కాకితమును ఉచితముగా నిచ్చినందులకు ఆంధ్రపేపరు మిల్లువారికి రాజమహేంద్రవర పౌరులు వందనము లర్పించవలెనని యూహ్నరి

రాజమండ్రితాలూకాలో స్వరాజ్యోత్సవసభలు

రాజమహేంద్రవర పట్టణమందేగాక, సీతానగరము ఫిర్కాలో 15 గ్రామములలోను, తెక్కలి ఫిర్కాలలో 10 గ్రామములలోను సంపూర్ణస్వరాజ్యదిన ఉత్సవములు జరుపబడినవి గ్రామములలో ఏర్పాటులను డాక్టరు సుబ్రహ్మణ్యముగారును వెన్నేటి సత్యనారాయణగారును చేసిరి

శ్రీ రాజావారి హైస్కూలు

పురాతన విద్యార్థి సంఘము-తుని

పై సంఘముయొక్క పదమూడవ వార్షికోత్సవమును హైస్కూలుయొక్క రజత వార్షికోత్సవమును (Silver Jubilee) రాబోవు ఫిబ్రవరి 6, 7 తేదీలందు శ్రీ రాజావారి హైస్కూలు భవనమున శ్రీ వేమా సత్యనారాయణశెట్టి బి. యె. బి. యల్. ప్లీడరు, బరంపురం, గారి అధ్యక్షత క్రింద జరుప నిశ్చయింపబడినవి.

గాన పురాతన విద్యార్థులందరు నాటికి దయచేసి యా ఉత్సవములను జయప్రదముగ జరిగింప ప్రార్థకులు.

ముద్దాల గంగారామయ్య,
వంగ॥ చినవెంకట్రాజు,
కార్యదర్శులు.

ధర్మవరంవార్తలలో పొరపాటు

"సిద్ధిపొందిన జగద్గురు శృంగేరి స్వాములవారివలన యోగము నభ్యసించినవారు" అనియుండవలసినది జగద్గురు శృంగేరి స్వాములవారికి యోగవిద్య నుపదేశించి యున్నారు అనునది పొరపాటుగా పడినది.

"టి వి శంకర నారాయణశాస్త్రులవారు, అనంతపురమునుండి వచ్చియున్నారు" అనుటకుబదులు, అనంతపురమున టి వి. శంకర నారాయణశాస్త్రులు అనిపడిన దానిని "తెనుగునాటలో యోగకళాశాలను, అనంతపురములో దాని శాఖను" అనునది, అనంతపురము వెంకటగారులలో యోగకళాశాల లనుటను సవరించి చదువుకొన ప్రార్థన.

(స్వకీయవిలేఖరి)

ఆంధ్రజాతీయ కళాశాలా పూర్వవిద్యార్థి

కార్యనిర్వాహక సంఘసమావేశము

పై సమావేశము యీమాఘ శు ౫ సోమవారము (ది 3 2-30 తేదిని) కళాశాల సంస్థాపకాచార్యుల అష్టమ వార్షిక (నిర్యాణస్మృతి) దినమహోత్సవసందర్భమున శ్రీవారి-సమాధిసద్ద ప్రాతఃకాల భజనానంతరము గం॥ 9½ కు కళాశాల భవనములో జరుగును గాన సభ్యులందరు తప్పక దయచేయ ప్రార్థితులు:—

చర్చనీయాంశములు:—

(1) పూర్వప్రస్తుత విద్యార్థిసమావేశ దినము నిర్ణయించుట.

(2) పైసభకు అధ్యక్షులను, ఉపన్యాసకులను ఎన్నుకొనుట.

(3) క్రిందటి సంవత్సరమున ఈ సందర్భమున సమావేశము చేసినదబ్బు జమాఖర్చు చూచుట

(4 సభలో ప్రతిపాదింపబడు ఇతర విషయములు

ఆంధ్రజాతీయకళాశాల,
బందరు, ది 30-1-30

పోరంకి శాస్త్రిరాజు,
కార్యదర్శి

రాత్రులందు సూర్యకాంతి" కోల్‌మన్ క్విక్-లైట్ లాంపులు

చాలమంది ప్రజలు శరీరమునకు హానికలిగించు కొద్దిదీపములతో కాలము గడుపుచుందురు. వీరు దుర్వాసన, పొగతోకూడి, కదలుచు, తగుమైన ప్రకాశమాసను నివ్వలేక కొద్దిగ నిచ్చు దీపములకు యలవాటుపడియుండిరి. కాని ప్రస్తుతకాలమందు 'కూడ, కండ్లకు శ్రమ నిచ్చి, దృష్టిని చెడగొట్టు పురాతన దీపములవలన శ్రమనొందుట క్షమింపతగిన యంశము గాదు.

నాణ్యామైనట్టియు, నమ్మకముగ పనిచేయు, ప్రకాశమైన యద్భుతమగు కోల్‌మన్ క్విక్-లైట్ లాంపులు మిక్కిలి యందుబాటునందు గలవు. ప్రపంచమందుండు యిదేమాదిరి దీపములందు యింత కొద్దివ్యయముతో పనిచేయ గలిగినది మరొకటి లేదనుట నిర్వివాదాంశము. ఇవి యంటటను దొరకు, పెట్రోలువలనగాని లేక కిరసనాయిల్ వలనగాని వెలుగగలదు.


విడి వత్తులు

ఒక్కొక్కటి అ. 4


పురుగులు రాకుండునటుల చేయు తెర

(అగెతో చేయబడినది) ధర రు. 4-8


అన్ని విడిభాగములు స్టాకునం దుంచబడును.




B. Q. 329 BRACKET LAMP



B. L. 329 BRACKET LAMP



H. Q. 329 PENDANT LAMP



P. Q. 321 CHANDELIER

B. Q. 329
బ్రాకెట్ లాంపు


ఈ లాంతరు సులభముగ గదులందు బల్లలపైగాని, అసెంబ్లీ గదులందు గోడకు తగిలించుటకుగాని ఉపయోగించును. 300 మైనపువత్తులు కాంతి. **34-8**

B. L. 329
బ్రాకెట్ లాంపు

దీనికి లాంతరు యమర్చబడినది తయారు చేయబడినవాటిలోనికి మిక్కిలి సులభముగా వాడతగినది. రెండు కాళ్లుగలిగియుండి బల్లపైకి కావలసినసమయమందు వెంటనే మార్చుకొనుటకు వీలుగునటుల తయారుచేయబడినది. 300 మైనపువత్తుల కాంతి. **38-8**

H. Q. 329
పెన్‌డెంట్ లాంపు

సులభముగ తీసికొని వెళ్లగలుగు పెన్‌డెంట్ మాదిరివత్తి ఫౌంటుకు క్రిందయుండును. కాని ఫౌంటుకూడ చల్లగ నుండగలదు. 300 మైనపువత్తుల కాంతి. **25-8**



L. Q. 327
లాంతరు


తుఫానులందును, బయట యన్నిపనులకు నుపయోగపడు 300 మైనపువత్తుల కాంతి. కిరసనాయిల్ లేక పెట్రోల్ వలన వెలుగును. ఒకపర్యాయము నింపిన 15 గంటలు వెలుగును. **22-12**

L. 427
లాంతరు

పై. యల్. క్యు 327 మాదిరి ఘూండి పంపు కలది. **28-0**

P. Q. 329 CHANDELIER
చాండెలియర్

దుకాణములందు, చర్చీలు, షాపులు, అసెంబ్లీగదులు, హాలులందు సాధారణముగ యుపయోగించదగినది; 600 మైనపువత్తుల కాంతి. కిరసనాయిల్ లేక పెట్రోలుతో వెలుగును. **61-8**



C. Q. 329
లాంపు

ప్రపంచమంతటిలో సులువుగ పట్టుకొనిపోగల లాంపు. 300 మైనపువత్తుల కాంతి. పెట్రోలు లేక కిరసనాయిల్ ద్వారా వెలుగును. ఒకపర్యాయము నింపిన 20 గంటలు వెలుగును. నీడ, వత్తి, వాసన, యపాయము లేనిది. **30-12**

కోల్‌మన్ క్విక్ లైట్ ప్రకాశముగలిగి, స్వచ్ఛమై, నిశ్చయముగ నుపయోగించదగినది.

మద్రాసురాజధాని, హైదరాబాదు, మైసూరు, తిరువాన్కూరులకు పంపకదారులు

స్పెన్సరు, మౌంటురోడ్డు, మద్రాసు.

SPENCER'S, MOUNT ROAD, MADRAS.

గాంధిమహాత్ముడు - ఏసు ప్రవక్త

క్రీస్తును కొరతవేసినటుల మహాత్మునిగూడ ప్రపంచము కొరతవేయునా?

అమెరికా దేశీయుడగు మేయరు మేననుగారు కలకత్తాలో బ్రహ్మసమాజ శతవార్షికోత్సవసందర్భమున నొసగిన ఉపన్యాసము

"ఏసుక్రీస్తు ప్రదర్శించు ప్రేమను కలుగజేసికొనినంతమాత్రమున నీవు మితిలేని యైశ్వర్యము కలుగుచుండును. ఓ ప్రేమాధిష్ఠానదేవతామూర్తి! నీవు చేయనట్టి లోకమైన కలదా? ధీరుని ధీరునిగను, బలహీనుని బలవంతునిగను, మృతుని సజీవునిగను, అంధుని దృష్టిమంతునిగను, కుంటివానిని జంఘాలునిగను, [illegible] చేయగలిగియుంటివి. లోకస్థాపకులను, అహింసాప్రవక్తలను, లోకరక్షకులను, మానవసేవారతియందును క్రీస్తుప్రవక్తబోధనలను వ్యాపింపజేయుటలోను నీవలె నను పాశ్చాత్యదేశములో పుంపరమారికా దుర్ఘటనలు, వెట్టియునుక బజారులో [illegible] రహస్యమును గ్రహింపగలిగిరి. సమస్త రాజభోగములు ననుభవించుచుండిన రాజానే నీవు [illegible] గావించితివి. అతడు జీవించుచున్న దిన చిత్రమును [illegible] చేసినాడు. [illegible] సత్యమును [illegible] నిజముగా గుర్తింపనగుదును. స్వార్థపరత్వము రాజ్య ప్రదర్శనమును [illegible]. అదే సౌందర్యమును మనకు ప్రసాదించును. అది అనిర్వచనీయమగు మహానందమే యగును. విస్మయము నొందు ప్రదేశము [illegible] రాజ్యము గ్రహించును. నీవు నాయందు సంపూర్ణముగ మెలగినంతమాత్రమున నే యిట్టి అద్భుత పవిత్రతను చేయగలను." అని యొకడు పలికెను.

స్వార్థపరత్వమును వెడలనడచుట

స్వార్థపరత్వము నొకరుకొని ప్రేమ-ఆత్మయందు పెంపొందించుకొని అన్ని విధముల ఉద్యమములను పనులను నియమించుచుండునట్టి శ్రేష్ఠమైనట్టి ప్రేమతత్వమే గాని స్వార్థసంబంధమగు అస్వచ్ఛప్రేమ గాదు. అదియే మన ధ్యానమునకు అందనట్టి క్రీస్తుప్రేమ. దానిని గూర్చి మన మూహింపగలిగినదు మేగాని సంపూర్ణముగా గ్రహింపజాలము. ఒక చిన్న బిడ్డ అతివిశాలములగు కొమ్మలుగల మర్రిచెట్టునీడను నిలుచుటవలన పెంపొందుచున్నట్లు [illegible] బంధముచేతుల గ్రహించిన దానిలో అట్లే మనము ప్రేమస్వభావమును అనుభవింపగలుగుదుమే గాని దాని తత్వమును సాకల్యముగా గ్రహింపజాలము. ఏకో యొక పర్వతప్రాంతవాసి యగు నొక మిత్రుడు పంపిన యొక పుష్పము నా హృదయమునకు పరవశము కలిగించి పునాదులు వెంపులను గూర్చి కొంచెమైనను మన మూహింపగలుగుదుమే గాని అదంతయు సాకల్యముగా గ్రహింపజాలము. వన మూలికల వలె ప్రేమ దేశమును చూపగలిగిన ప్రతిపాదియును క్రీస్తు ప్రేమ మహిమాన్వితమని వివరింపవలసియున్నది. క్రొత్త విశ్వప్రయత్నము మొనరించినను ఆ గాఢమగు ప్రేమ ప్రవాహమును మన మెన్నటికిని సాకల్యముగా గ్రహింపజాలము. దాని సంపూర్ణ దివ్యస్వరూప సందర్శనము వరకు ఒక చిన్న ఝరిని [illegible] ఎప్పటికైనను మనము గ్రహింపగలిగినది ప్రాదేశికమాత్రమే యగును. తొలిసారి సృష్టమైన ద్వారము నుండి దానిని వీక్షించిన మనము ఎట్టి మనోహర శృంగార భావములను మనసున కల్పించుకొనుదుము. అది అంతట వ్యాపించియున్న నిజస్వరూపము గాదు. అట్టి చూడ్కి కాలము దానిని తిలకించినను నూతనమై యుండును.

మహాత్ముడెంతటి వివరించినను మనము [illegible] భాగమును విలువకట్టి వివరించినను గూడ నది సర్వోత్తమని వివరించినను వర్ణింపజాలము. [illegible] ప్రపంచమునందలి నిగూఢభావము నుండి ప్రకాశించు ప్రకాశభాసుర మగు పరమకాంతిపుంజము కడకు పోవగల సంపూర్ణ పరిపక్వత మనము పొందలేము.

సంపూర్ణత్యాగశక్తి నొసగునదియే గాఢతరప్రేమ

క్రీస్తుప్రేమయే గాఢతరము. అంతటి గంభీరమగు నట్టియు నంతటి ప్రబలమగు విశ్వవ్యాపకము అంతటి నిరుపమానమైనదియు మరియొకటి లేదు. "నేను పాతాళలోకమునందు కేగినను నీవు నాకడనుందువు అని నీకు నేను సాక్షము." అని చిరంతనము లగు దాని (ప్రేమ) స్వభావము చెప్పుచుండుటచేతనే యుండును. మానవజాతి యెంత అధికమైన ఆశయము అంత విశాలము "అహింసా పరమో ధర్మః" అను వాక్యమున కిదియే ప్రధాన లక్ష్యము. అది మిక్కిలి గొప్పదగుచుండుటచేత నిర్మలమైనది. నిముష నికిలినను విశ్వము సమస్తమును గూడ వ్యాపింపగలదు. సర్వమానవకోటికి సదియాత్ర మియ్యగలదు. సకలజీవులును దాని యధీనము తే. పరమాత్మునిలో నైనను మహాపాపులలో నైనను ఏసుక్రీస్తు ప్రేమచే నాలింగితులుకానివారు కొందరు లేరు. అది అప్రమేయము. దేశకాలావధుల కతీతము. అది పరిణామరహితము గాన శాశ్వతస్వరూపము. దాని కాద్యంతములు లేవు. ఆ ప్రేమామృతము అసంఖ్యాకజనరాశులు అనారతము నా దానిని దీర గ్రోలుచుండినను అది సంపూర్ణముగనే యుండెను. ఆ ప్రేమామృతమహోదధి యెన్నటికిని వట్టిపోవునది కాదు."

"ఇప్పుడు నీవు నీకనులను పైకెత్తి నీవున్న స్థలమునుండి ఉత్తర దక్షిణ ప్రాక్పశ్చిమ దిక్కుల నన్నిటిని సాకల్యముగా పరికింపుము. నీవు చూడగలిగిన భూప్రదేశమంతయు నీకును నీ సంతతికిని నేను శాశ్వతముగా నే యొసగెదను. దానిని నేను నీకిచ్చెదను గాన నీవు లేచి ప్రాగ్దిశనుండి పశ్చిమదిశవరకును ఉత్తరభాగమునుండి దక్షిణభాగమువరకును ఆ ప్రదేశమంతటను సంచార మొనరింపుము" అని అబ్రహామునుగూర్చి పలికిన భగవంతుని వాక్యములు యీ విషయములనుగూర్చి ఆలోచించుచున్న ప్రతి మనకుగూడ వినవచ్చుటలేదా? సందిగ్ధతతలకు మన అల్పభావములనుండి మనము వెలివడినప్పుడే గాని మనకీ ప్రదేశము లభింపదు. అది ఇది వరకు మనవ్యుని చే కనుగొనబడని యొక నూతనఖండము దానిపైని మనము నివాసము నేర్పరచుకొంటిమి. ఆ మహాఖండమునందు ప్రతిస్వరమును దైవము మరియొక నూతనభాగమును మన దేశాలను నిర్మించుచు నాయనంతదేశమున మరికొంత కథాగమును ఏర్పరుపగలుగుచుండుటకు గూడ మన శక్తి కలదు.

విజయమైన ప్రేమయున్నచో త్యాగముగూడ విధిగా కదలెను. అది స్వార్థపరిత్యాగమునకు గూడ పుట్టినిల్లయి యుండెను. నెపులభరణలు దున్నను చిన్నచిన్న పనులు చిన్నవగునో ప్రేమాధిష్ఠానదేవత సృష్టికి ఉంగరమును ప్రాణమును సర్వస్వమునుగూడ తానే సమర్పించెను, అనియే ఏసుక్రీస్తు ప్రేమ."ఏసుక్రీస్తు ప్రేమించెను. భగవద్భక్తిబుద్ధితో తన్నే అర్పించి యజ్ఞపశువుగా నర్పించుకొనెను" అట్టి ప్రేమను వెదకుటకు లేశమైన సన్నాహములేనివారికొరకు శత్రువులకు మనకే మరణించిన ఏసుక్రీస్తు దివ్య ప్రేమవలన ముక్తిస్థానము దివ్యసౌరభ సంశోభితమైనది. భగవంతుని హృదయము మహదానందభరితమైనది. "అనంతమగు ప్రేమతో నే నేను మిమ్ము ప్రేమించుచున్నాను." అని ఏసుక్రీస్తు చెప్పెనుగాన దానిని మనము విశ్వసించవచ్చును. ఇప్పుడా యీశ్వరపుత్రుడు తన ప్రేమను ప్రతిప్రేమ నొసగునట్టియు తన యాహ్వానమును తిరస్కరించునట్టియు మనుష్యకోటి వీక్షించుచున్నాడు.

మన జీవితములలోను సకలవిషయములలోను క్రీస్తును అనగా క్రీస్తు ప్రేమతత్వమునకు ప్రాధాన్య మొసంగుట యనిన నేమి? అది అతనికాశ్రయించుటయే. అతని సద్వర్తనమునందలి సారమును మనఃపూర్వకముగ ననుసరించుటయే. అతని లోభమును, అతని పనిని, అతని ప్రేమనుగూడ గౌరవించుటయే అనగా నేమి? ప్రపంచమునందున్న సకల దేశములవారును "తమ కత్తులను నాగటికర్రులక్రిందను తమ యీటెలను చెట్ల కొమ్మలునరుకు కొంకెలక్రిందను" విధిగా మార్చుకొనినటులే. వివిధదేశములవారు తమ ఆదాయములలో పరిశ్రమికభాగమును సేవలు, పాఠశాలలు, వైద్యాలయములు, యుద్ధనౌకలు, ఫిరంగిమందు, విమానయానములున్ను మితిలేని మారణసాధనములను నిర్మించుటకొరకు వ్యయపరచుట మానివేయవలెను. ఆకలిచే పరితపించెడువారికి ఆహారమును వస్త్రహీనులకు వస్త్రములు, రోగులకు మందులు, అనాథలకు ఆశ్రయము, వేశ్యల ప్రజల మధ్యకులమును చేయగలుగుటకు కావలసిన సకలదురుపాయములను కల్పించుటయంటే అనంతానందము వివి

యోగింపవలెను, అటుల చేసినచో క్రీస్తు ప్రేమస్వరూపము మన ము ప్రకటింపగలిగినవార మగుదుము. ఏ మహాప్రయోజనముల కొరకు క్రీస్తు తన ప్రాణములనుసైత మర్పించెనో అట్టి ప్రయోజనములను కొనసాగించుచున్నవార మగుదుము. తన సహోదరా ళులపట్లను ముఖ్యముగా మానవులపట్లను పరమపవిత్రమును భగవత్ప్రీతిపాత్రమునగు ప్రేమను చూపగలుగు రీతిని మనము గ్రహింపగలుగుటకే అతడు మానవకోటి నుద్ధరించుటకు తన జీవితమునుగూడ త్యజించెను. కాని యిప్పటికినిగూడ మనమాతని దివ్యోపదేశమును పూర్తిగా తిరస్కరించుచునే యున్నాము. దేవుని జ్ఞానమునుగూడ నిరాకరించుచునే యున్నాము.

ఈ ప్రేమ మార్గము ననుసరించువారును, ఈశ్వరునకు [illegible] యీ సత్యనియమములను సరిగా నెరవేర్చువారును [illegible]కాలమునుండియు మిక్కిలి కొద్దిమందిరే యయినను ప్రపంచము నెల్లప్పుడునుగూడ నుండనే యున్నారు. అట్టివారో [illegible]నను లేనిచో మేదినియును లేదు. అట్టివారు మన చేరువనే [illegible]నను గూడ నయు కాలికుల మగు మనము వారి నెంతమాత్రము గుర్తింపము. వారు దినంగతులైనపిమ్మట కొన్ని శతాబ్దముల వారి మహిమ యీ లోకమునందు పరిగణింపబడును. ఏసుక్రీస్తు యిట్టి మహోన్నత ధర్మములను అనుష్ఠానక్రమముగా ప్రపంచమునకు బోధించుటవలననే అతని కాలముండిన ప్రజలతనిని సిలువపై కొరతవేసిరి.

ప్రపంచమునందిపుడున్న మనుష్యులందరిలోను పూజ్యతముడు (గాంధిమహాత్ముడు)

మీ దేశీయుడగు గాంధిమహాత్మునిగూర్చి భారతదేశీయులు మీరును అఖిలప్రపంచవాసులును గూడ నేమి చేయుచున్నారు? అతనిని మీరెటుల భావించుచుంటిరి?

"ప్రస్తుతము ప్రపంచమునందు నివసించుచున్న మనుష్యులలో అతడొక్కడే (గాంధిమహాత్ముడు) అగ్రగణ్యుడు" [illegible] అమెరికాలో న్యూయార్కు నగరమునందు కమ్యూనిటీ చర్చిలో [illegible]గా నున్న రివరెండు జే. హెచ్. హోమ్సుగారు వచించిరి. [illegible] మహాత్మునిపట్ల నిట్టి గాఢభక్తిగలవారు [illegible] కొంతకాలము క్రిందట "ఇదుగో యిదే మహా[illegible]తో అమెరికాదేశమునందొక గ్రంథము ప్రకటింప[illegible] వారు మొదలగువారందరును దీనిని అనుమాన[illegible] చూచుచున్నారు. భారతదేశమువారిపుడు [illegible] [illegible] అపకీర్తి ప్రచారముకొరకే ఆ గ్రంథము ప్రకటింపబడెనని పూర్తిగా గ్రహించియే యున్నారు. ప్రపంచమునందలి వివిధ దేశముల రీతిని గూర్చి అమెరికావారు చాల శ్రద్ధగా తెలిసికొనుచునే యున్నారు గాని నిద్రావస్థలో మునిగియుండలేదు. వినుక వారిని మోసపుచ్చగలిగినవారల సులభముగా నిపుడు వారి నెవరును గూడ మోసపుచ్చ నేరరు. యుద్ధము పాపము దారిద్ర్యము మానవుల దురవస్థ అన్యాయము మున్నగువాని నన్నిటిని పూర్తిగా తొలగింపవలెనంటే అమెరికావారిపుడు దీక్షబూని యున్నారు. "ఇదుగో యిదే యిండియా" అను గ్రంథము వెలువడిన వెంటనే "యిదేనా యిండియా" "అను, హాపయిండియా" అను గ్రంథములు గూడ వెలువడినవి, వీనివలన భారతదేశమునందలి నిజస్థితి లోకమునకు విదితమైనది.

గాంధినిగూడ కొరతవేసెదరా?

గాంధిమహాత్ముని అహింసా విధానమును కిరీటకృతప్రభులయినను [illegible] కాని ప్రపంచమునందు [illegible] ఆధిక్యముగల [illegible] వానిని [illegible] ఏసుక్రీస్తు బోధించిన ధర్మమును గూడ మహాత్ముని విధానమునందే ఇమిడి యుండుటవలనను, ఏసుక్రీస్తును కొరతవేసిన [illegible] నిజమెరిగినందునను, యీరీతిగా పవిత్రధర్మ ప్రచారమునకు, ప్రపంచమునందంతశ్రేష్ఠముగా జరిగి యుండెడు వందునను పరమ పవిత్రమును అతిశ్రేష్ఠమునగు తనధర్మ సంగ్రామమును మహాత్ముడు కొనసాగించుటకు [illegible] గూడ నిట్టి అభ్యంతరము కలిగింపరనుట నిశ్చయము. కావున మహాత్ముని ఉపదేశముల ప్రభావముగల క్రమముగా ప్రపంచమునందు సమస్తదేశములవారును సకల ప్రధానములను [illegible] అహింసా ప్రధానమగు "ఆత్మ కరవాలము"ను ధరింపగలరనుట నిట్టి సంశయము [illegible] ముఖ్యముగా భారతదేశీయు లందరును హిందు ముస్లిములు మున్నగు సకలమతములవారునుగూడ దౌర్జన్యములను హింసాత్మకములు నగు సకల ప్రయత్నములను

పూర్తిగా పరిత్యజించి భగవదాజ్ఞచే నీ పుణ్యక్షేత్రమునందవతరించిన యీ మహనీయుని అహింసాసందేశమునే అనుసరించుట ముఖ్యకర్తవ్యమై యున్నది. ఏరీతులచేసినచో అచిరకాలములోనే ప్రపంచమునందంతటను "పరమశాంతి యును, పరస్పర సద్భావమును" పూర్తిగా నెలకొనగలుగును. సర్వమానవులును యీ పవిత్ర ధర్మములను పూర్తిగా గ్రహించి అనుసరించుచుండవలయుదురు. భగవదనుగ్రహమును బడయ గలిగినవారొక్కరైన ప్రపంచమునందున్నచో సమస్త మానవకోటియు వారికే యధీనము కాగలదు." స్వర్గ మర్త్యాది సకలలోకములును కాలగర్భమున లీనమగును కాని నేను ప్రవచించిన విషయములన్నియును కొనసాగునంతవరకును నా మాటమాత్రము శాశ్వతముగనే నిలచి యుండగలదు" అని పవిత్రగ్రంథమునందు కలదు.

"మీము తెల్లజాతివారము. నాగరికతగలవారిలో మేమే అగ్రగణ్యులము" అని మేము దిక్కులు మారుమ్రోగునట్లు నిరంతరము ప్రగల్భములను పలుకుచుండినను యీమర్త్యలోకమున [illegible] ప్రపంచమునకు [illegible] భగవంతునిచే నియమింపబడిన మహాపురుషుని గాంచగల మహాభాగ్యము ఆసియాఖండమును భారతదేశమునే బడయగలిగెను. కావున ప్రపంచమునందు నిక్కముగా భగవంతుని [illegible] యీమహాత్ముల [illegible] భగవంతుని

ఆజ్ఞచే నిమాక నీ ప్రపం[illegible] మనుష్యులు కొరతవే[illegible] త్ముని మీ దేశమునం[illegible] మీలో నెక్కుమంది[illegible] మరల కొరతవేయుచు[illegible] వారు మన కాలము[illegible] వును "మహాత్మా గ[illegible] నిశ్చయము.

ఈలాగా నిపు[illegible] యీ పురుషపుంగవుని [illegible] నలవరచుకొని తన్మూ[illegible] ద్యుత శక్తియందు [illegible] కొనసాగించుచు యు[illegible] కాలము [illegible] ధర్మము మర[illegible] మగు నా దిన[illegible] కొనవృగల [illegible] యుండగో[illegible]

Printed and published by K. Nageswara Rao Editor, Andhrapatrika Power Press, 6 & 7, Thambu Chetty Street, Madras.